




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 15, డిసెంబర్, 2025




# లాఠీలకు పని చెప్పడు..

## లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయలేడు

- ఖాకీ అధికారి ఖద్దర్ చొక్కాలకు భయపడ్డ తీరు
- ఫలితంగా పోలీస్ స్టేషన్‌ను ముట్టడించిన జనం
- ఆందోళన కారుల భయంతో స్టేషన్ గేటు మూసుకున్న సీఐ
- మీడియా దృశ్యాలు చిత్రీకరిస్తుండగా సూర్య విలేకరిపై దాడికి పాల్పడ్డ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు
- మీడియా ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయని దౌర్భాగ్యం
- ఎన్నికల కోడ్ ఉల్లంఘన... 150 మంది టీఆర్ఎస్ శ్రేణులతో ముట్టడికి యత్నం
- నిస్సహాయ స్థితిలో పోలీసులు.... రంగంలోకి దిగిన డీఎస్పీ...

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) :** సర్వ సాధారణంగా పోలీసులకు అవకాశం దక్కితే చాలు తొక్కి నార తీస్తారు... తోలు ఒలిచి పెడతారు... అదే లాఠీ చార్జ్ అంటే చాలు లోలోపల తెగ సంబర పడిపోతారని మాజీ పోలీసులు చెప్పుకుంటుంటారు. అందుకు విరుద్ధంగా నూటికి నూరు శాతం బంతి తమ పరిధిలో ఉన్నా గోల్ కొట్ట లేకపోయారనడంలో అతిశయోక్తి కాదేమో.. ఎన్నికల కోడ్ ఉన్నా లా అండ్ ఆర్డర్ చక్కదిద్దడంలో స్థానిక సీఐ విఫలమయ్యారు. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలో గొల్లగూడెం గ్రామ పంచాయతీలో ఈ నెల 11వ తేదీన జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమిపాలయ్యాడని గ్రామంలో ఓట్లు డబ్బులు తీసుకుని ఓడించారంటూ వివాదాస్పదమైన వ్యాఖ్యలు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలపై అసభ్యకరంగా మాట్లాడారని ఘర్షణ వాతావరణం నెలకొంది.

వివరాలు 2లో..



## ప్రశాంతంగా రెండవ విడత పంచాయతీ ఎన్నికలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- రెండవ విడత పోలింగ్ 91.21 శాతం నమోదు
- రెండవ విడతలో 2,26,417 మంది తమ ఓటు హక్కు సద్వినియోగం
- కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా పోలింగ్ సరళి పరిశీలించిన జిల్లా కలెక్టర్





3లో


## అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం నగరాభివృద్ధికి చర్యలు





- రూ. 90 కోట్లతో భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్, రెండు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం
- పదేళ్లపాటు నిర్వాహణకు సైతం నిధులు మంజూరు
- మార్చి నాటికి ట్రంక్ లైన్ల నిర్మాణం పూర్తికి మంత్రి తుమ్మల ఆదేశం

3లో



## ప్రశాంతంగా ముగిసిన సర్పంచ్ ఎన్నికలు

- సిపిఐ 8,కాంగ్రెస్ 5, బిఆర్ఎస్ 4, స్థానాలు కైవసం
- ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కూనంనేని
- 66 .19 నమోదైన పోలింగ్

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలో రెండోవిడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 18 గ్రామాలలో జరిగిన ఈ ఎన్నికలో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసిన సిపిఐ 7 స్థానాలు దక్కించుకుని తమ హవాను కొనసాగించింది.

2లో






## ప్రశాంతంగా ముగిసిన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

- కొన్నసాగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ...
- గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



3లో

## పూనుకుల పంచాయితీ సర్పంచ్‌గా వజ్జా కృష్ణవేణి విజయం

**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)–** పాల్వంచ మండలాపరిధిలోని పూనుకుల గ్రామపంచాయితిలో జరిగిన 2వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి వజ్జా కృష్ణవేణి సర్పంచ్ గా ఘన విజయం సాధించారు.

## దమ్మపేట గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పగడాల రమాదేవి విజయం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల రమాదేవి తన ప్రత్యర్థి అభ్యర్థి దారా రోహిణి పై 441ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. ఈ సందర్భంగా గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు

## లాఠీలకు పని చెప్పడు...

మొదటి పేజీ తరువాయి




ఈ విషయంపై గొల్లగూడెం గ్రామం నుండి టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సుమారు 150మంది ర్యాలీతో పోలీస్ స్టేషన్ ని ముట్టడించడానికి చేరుకున్నారు. ఎన్నికల కోడ్ ఈ నెల 17వ తేదీ వరకు అమల్లో ఉన్న దానిలో కొందరు వ్యక్తులపై బైండోవర్ కేసు ఉన్నప్పటికీ ఎస్ హెచ్ ఓ ఎటువంటి చర్యలు తీసుకోలేకపోవడం వెనక అంతర్యం ఏంటి అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సంఘటన జరుగుతుండగా మీడియా శనివారం ఉదయం 10 గంటలకు సమాచార రావడంతో పోలీస్ స్టేషన్ చేరుకొని వీడియో తీసిన తర్వాత సీఐ అశోక్ రెడ్డిని వివరణ అడుగుతుండగా టీఆర్ఎస్ పార్టీ నాయకులు సూది రెడ్డి గోపిరెడ్డి, బొల్లినేని గణేష్, కొండ అనే వ్యక్తులు 'సూర్య' దినపత్రిక విలేఖరి చేతిలో ఉన్న సెల్ ఫోన్ లాక్కోవడానికి ప్రయత్నించి దాడికి పాల్పడ్డారు. అనంతరం పగడాల వెంకట్ రెడ్డి అని మీడియా మిత్రుడు వీడియో వైరల్ చేయగానే అతనిపై దుర్భాషలాడి బయటికి వెళ్లిపొమ్మని సీఐ అన్నాడని ఆయన వాపోయారు. విలేకరి పక్కనే ఉన్న సీఐ ఏమి చేయలేక నిస్సహాయ స్థితిలో ఉండిపోవడం గమనార్హం. అశ్వాపురం పోలీస్ స్టేషన్లో గత కొంతకాలంగా ఇదే తంతు నడుస్తుంది. సాక్షాత్ పోలీసులు భయపడిన తీరు, మీడియా మిత్రులకే రక్షణ లేకపోతే శాంతి భద్రతలు కాపాడి పోలీస్ అధికారులు ప్రజలకు ఏం న్యాయం చేస్తారు. మీడియా మిత్రులపై దాడికి పాల్పడిన వ్యక్తులపై శాఖపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని, అదేవిధంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి స్టేషన్ ముట్టడించిన కొందరిపై వీడియో ఫుటేజ్ ఆధారంగా విచారణ జరిపించి కేసు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఖాకీ (సీఐ) అధికారి ఖద్దర్ చొక్కా (రాజకీయ నాయకు)లకు భయపడ్డ తీరు అక్కడి వారిని నివ్వెరపరచిందనడంలో సందేహం లేదు. ముమ్ముందు ఈ అధికారి ఉంటే రానున్న ఎన్నికల్లో శాంతి భద్రతలు నిలుపుదల చేయలేరని పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా స్థానికులు ఫిర్యాదు చేయనున్నారని తెలిసింది. ఎటువంటి చర్యలు ఉంటాయని మండల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆయన పనితీరుపై సూర్య దినపత్రికలో వరుస కథనాలు.

## మర్కోడులో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, 10 వార్డు మెంబర్లను గెలిపిస్తే 100 ఇందిరమ్మ ఇల్లు మంజూరు

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల ఘనవిజయం లక్ష్యంగా నిర్వహించిన విస్తృత ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాటలకే పరిమితం అయ్యే పార్టీ కాదు... ప్రజల జీవితాలను మార్చే కార్యచరణ కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు స్థానిక సంస్థలో గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని తాగునీరు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, విద్యుత్తు పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు బలోపేతం అవుతాయని పేదల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తామని కోరారు. ప్రజల సమస్యలకు వెంటనే స్పందించే బాధ్యతయుతమైన పాలన కాంగ్రెస్ ద్వారానే సాధ్యమని స్పష్టంగా వివరించారు. మర్కోడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, 10వార్డు మెంబర్లను గెలిపిస్తే ఈసారి రెండో విడతలో 100 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అతహర్, తాళ్లపల్లి వెంకన్న, సర్పంచ్ అభ్యర్థి సుతారి రమాదేవి, కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, కాంతు,పాయం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వగలబోయిన సతీష్, భరత్, చిరంజీవి, రవి,దొడ్డి రాము, రామారావు, చంద్రం,యువజన నాయకులు సుతారి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కెక్కర్ల సునిత, పర్వీన్, కుర్ర కమల,3వార్డు మెంబర్ నాగేంద్ర, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గెలుపు కోసం సుదర్శన్ కోరి బృందం ప్రచారం



**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ప్రియాంకను గెలిపించుకోవడం కోసం ఇల్లందు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి బృందం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు కోరిని బుజ్జాయిగూడెం సర్పంచ్ ఎన్నికల ఇన్చార్జిగా నియమించారు. ఈ మేరకు ఆయన తనతోపాటు మెట్ల కృష్ణ, ఎల్ కృష్ణ, ప శ్రీను, ఆరం కిరణ్ తదితరులు గ్రామంలో తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని, తద్వారా అభివృద్ధి జరుగుతుందని ప్రచారం చేస్తున్నారు. అదేవిధంగా వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న వారందరికీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన సర్పంచ్ ఎన్నికలు









విద్యానగర్ కాలనీ పంచాయతీలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ 6, బిఆర్ఎస్ 4, స్థానాలు కైవసం చేసుకున్నాయి. మేజర్ పంచాయతీ అయిన విద్యానగర్ గ్రామపంచాయతి యూనానిమస్ గా శాంతి శ్రీ కైవసం చేసుకుంది. బాబుక్యాంపు గ్రామపంచాయితిలో సిపిఐ అభ్యర్థి నూనావత్ కుమారి సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. రాంజనేయ కాలనీ గ్రామపంచాయితిలో సిపిఐ అభ్యర్థి సరితా ఠాగూర్ సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. పెనుబల్లి గ్రామపంచాయితిలో సిపిఐ అభ్యర్థి రెడ్డి సుజాత సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. ప్రశాంత్ నగర్ గ్రామపంచాయితిలో సిపిఐ అభ్యర్థి వాడే రాములు సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. గౌతంపుర్ గ్రామపంచాయితిలో సిపిఐ అభ్యర్థి సాపావట్ కళ్యాణి సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. పెనగడప గ్రామపంచాయితిలో సిపిఐ అభ్యర్థి కారం సీతా రాములు సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. 4 ఇన్క్ లైన్ గ్రామపంచాయితిలో సిపిఐ అభ్యర్థి అజ్మీరా సింధు సర్పంచ్ గా ఘన విజయం సాధించారు.

### కాంగ్రెస్ ..6 స్థానాలు

చుంచుపల్లి తండా గ్రామపంచాయితిలో కాంగ్రెస్ అభ్యర్థిగా వీరన్న సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. 3 ఇన్క్ లైన్ గ్రామపంచాయితిలో కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రవళిక సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. అంబెడ్కర్ నగర్ గ్రామపంచాయితిలో కాంగ్రెస్ అభ్యర్థిగా స్వాతి సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. వెంకటేష్ ఖని గ్రామపంచాయితిలో కాంగ్రెస్ అభ్యర్థిగా రవీందర్ సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. రాంపురం గ్రామపంచాయితిలో కాంగ్రెస్ అభ్యర్థిగా బాదావత్ అనిత సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. రుద్రంపూర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కేస్లీ ఘన విజయం సాధించారు.

### బిఆర్ఎస్ 4 స్థానాలు

నందతాండ గ్రామపంచాయితిలో బిఆర్ఎస్ అభ్యర్థిగా సర్పంచ్ గా బలరాం నాయక్ ఘన విజయం సాధించారు. ఎన్ కే నగర్ గ్రామపంచాయితిలో బిఆర్ఎస్ అభ్యర్థిగా బాదావత్ శ్రీకాంత్ సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. వెంకటేశ్వరా కాలనీ గ్రామపంచాయితిలో బిఆర్ఎస్ అభ్యర్థిగా తేజావత్ సరిత సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. ధన్ బాద్ గ్రామపంచాయితిలో బిఆర్ఎస్ అభ్యర్థిగా గుగులోత్ జ్యోతి సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల నిర్వహణలో ఎస్ పి రోహిత్ రాజ్ ఆదేసానుసారం భారీ బందోబస్తులను పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసారు. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారుల పర్యవేక్షణలో ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసారు. అనారోగ్యంతో ఉన్నవారికి ప్రత్యేకంగా అన్ని ఏర్పాట్లను చేసారు. ఈ ఎన్నికల్లో 66 .19 % పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ





### సెమీ క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ భక్తులకు చిరుకానుక

### ఖమ్మం ఆర్సిఎం సోషల్ సర్వీస్ డైరెక్టర్ ఫాదర్ సురేష్

**ఆళ్లపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** ఖమ్మం ఆర్సిఎం పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ ఘనత వహించిన, డాక్టర్ సగిలి ప్రకాష్ బిషప్ తండ్రి ఆదేశాల మేరకు ఆదివారం పునీత పౌల్ పేతురు దేవాలయ చిరు హృదయసభ విచారణ గురువు సిద్దెల జేసు ప్రసాద్ అధ్యక్షతన ఆళ్లపల్లి విచారణ వ్యాప్తంగా గుండాల ముత్తాపురం,జిన్నేలగూడెం,మర్కోడు,ఆళ్లపల్లి పలు గ్రామాల్లో రోమన్ కతోలిక భక్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని ఖమ్మం డయాసిస్ సోషల్ సర్వీస్ డైరెక్టర్,రెవరెండ్ ఫాదర్ సురేష్, బిషప్ సలహాదారులు రెవరెండ్ ఫాదర్ ఐజాక్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రార్థనతో పాటు చేతులందించి చేయూతగా ఆర్థిక సహాయ సహకారాలు చేయాల్సిన అవసరం క్రైస్తవ భక్తులపై ఎంతైనా ఉందన్నారు. దిక్కులేని వారికి దేవుడే దిక్కని, వారికి ఆశ్రయం ఇవ్వాలని, ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డీకన్ బ్రదర్ అరుణ్, డి ఎస్ ఎస్ సిస్టర్స్ సుపీరియర్ ప్రశాంత, ఇన్చార్జి సిస్టర్ దామరిస్, ప్రిన్సిపాల్ మహిత, ఖమ్మం డయాసిస్ జ్యోతిర్మయి, ఆళ్లపల్లి విచారణ యానిమేటర్ పరమ ప్రభాకర్,ఉపదేశులు నారాయణ, నాగేశ్వరరావు, కిరణ్, రాములు,సంఘనాయకులు నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, బొమ్మెర సత్యం, యూత్ జోజీ బన్నీ, నవీన్, దళం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఊరు సర్పంచ్ ఒక విద్యావంతుడు

మధిర, సూర్య మేజర్ న్యూస్:



పుట్టిన ఊరిపై మమకారం ప్రతి ఒక్కరికి ఉంటుంది. అదే మమకారం కొందరిని ప్రభుత్వ ఉద్యోగాలు వదిలేలా.. మరికొందరిని విదేశాల్లో స్థిరపడిన ఉన్నత విద్యావంతులను విదేశాలను వదిలేలా చేస్తుంది.. తన పుట్టిన ఊరి పైన మమకారం, ఊరికి సేవ చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు వదిలి, మరికొంతమంది విదేశాల నుంచి సొంత ఊరికి వస్తున్నారు. అదే కోవలో ఉన్నత విద్యావంతుడు.. తన పుట్టిన ఊరికి ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో తన విద్యా సంస్థలను పణంగా పెట్టి సర్పంచ్ పదవికి పోటీ చేసి విజయం సాధించాడు......అతడే ఖమ్మంపాడు సర్పంచిగా విజయం సాధించిన బట్టా అంజన బాబు. అంజంబాబు తన స్వంత గ్రామం ఖమ్మంపాడు లో 5వ తరగతి వరకు ప్రాథమిక విద్యను అభ్యసించి దెందుకూరు హై స్కూల్ లో 6 నుండి 10వ తరగతి వరకు పూర్తి చేశారు. ఉన్నత విద్యను మధిర ప్రభుత్వ జూనియర్ కాలేజ్, డిగ్రీ మధిర ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో పూర్తి చేసుకొని పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉస్మానియా యూనివర్సిటీలోను బి.ఈడి శ్రీకృష్ణ యూనివర్సిటీ పట్టా పొందారు. అంజన్ బాబుకు భార్య వెంకటరమణ ఇద్దరు కుమారులు 1.నిఖిల్ బస్వతేజ (మెడిసిన్ పూర్తి) 2. కులదీప్ సాయి (బిటెక్ పూర్తి) వున్నారు. 1996 నుండి 2013 వరకు కళాశాల అధ్యాపకుడిగా కొనసాగుతూ కాలక్రమేణ శ్రీనిధి విద్యాసంస్థల స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు విద్య నేర్పి వారి ఉన్నత స్థితికి దోహదపడ్డారు. 1996 నుండి నేటి వరకు 30 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన అంజనబాబు ఇప్పుడు ఊరు రాజకీయాల్లో నూతన శక్తిగా మారాడు. గత కొద్ది సంవత్సరాలుగా ప్రజల్లో మమేకమై, గ్రామ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేస్తూ వచ్చిన అంజనబాబు సర్పంచ్ గా గెలిచి గ్రామ ప్రజల ఆశలకూ ఆకాంక్షలకూ ప్రతినిధిగా నిలిచాడు. ప్రజాసేవకు పట్టం కట్టిన అంజన్ బాబు రాజకీయ రంగప్రవేశం గ్రామ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని, ప్రజల్లో కొత్త ఆశలను నింపింది. సర్పంచ్ గా ఆయన ప్రవేశం ఖమ్మంపాడు లో ప్రతి ఇంటా చర్చనీయాంశంగా మారింది. ప్రజలు ఆశతో చూస్తున్న ఈ యువ నాయకుడు గ్రామ భవిష్యత్తును ఎలా మలుస్తాడో అన్న ఆసక్తి రాజకీయ పరిణామాలను మరింత ఉత్కంఠగా మార్చనుంది.

**ప్రజలు అవకాశం ఇచ్చారు ఖమ్మంపాడును అభివృద్ధి పథంలో నడిపిస్తా: అంజన్ బాబు**

ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి నాకు ఓట్లు వేసి నా విజయానికి కారకులైయ్యారు ఖమ్మంపాడు ను అభివృద్ధి పథంలో నడిపించడం నా ప్రధాన లక్ష్యం. పారదర్శకత, సేవాభావం, గ్రామాభివృద్ధి.. ఈ మూడు అంశాలకే నా రాజకీయాలు పరిమితం" విద్య, ఆరోగ్యం, నీటి సదుపాయాలు, రోడ్లు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం నగరాభివృద్ధికి చర్యలు....

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**
**-రూ. 90 కోట్లతో భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్, రెండు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం**
**-పదేళ్లపాటు నిర్వాహణకు సైతం నిధులు మంజూరు**
**-మార్చి నాటికి ట్రంక్ లైన్ల నిర్మాణం పూర్తికి మంత్రి తుమ్మల ఆదేశం**





ఖమ్మం, సూర్య బ్యూరో డిసెంబర్ 14:

అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఖమ్మం మమతా రోడ్డులోని 10, 11, 14, 19, 20, 21, 41 సహా పలు వార్డులను సందర్శించారు. 10వ డివిజన్ లో అమృత్ పథకం క్రింద రూ. 249 కోట్లతో భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పనుల పురోగతిని మంత్రి పరిశీలించి, ప్రణాళిక రూపకల్పన అమలు విధానాలపై క్షేత్ర స్థాయిలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూఅంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా వివిధ శాఖల అధికారులకు నిర్దేశిత లక్ష్యాలను నిర్ణయించినట్లు అన్నారు. వర్షపు నీరు నివాసాలను ముంచెత్తకుండా ఉండేలా స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణం, మురుగు నీరు ప్రవాహాలను వేరువేరుగా పైప్లైన్ ల ద్వారా ఎస్టిపిలకు చేర్చడం లక్ష్యం అన్నారు. వర్షపు నీటి వరద కాలువ రూపంలో మున్నేరుకు చేరేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు వర్షపు నీటి వరద, మురుగునీరు ఒకే కాల్వ ద్వారా చెరువులు, మున్నేరుకు చేరడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. దీనిని అరికట్టడం కోసం భారీ ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ, అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. ఆక్రమణలను తొలగించి వీలైనంత త్వరగా పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షా కాలం నాటికి కాల్వ పనులను సైతం పూర్తి చేసి ముంపు లేకుండా చూడాలని అన్నారు. ఈ పథకంలో భాగంగా 8.5 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్లైన్ (ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు), మురుగు నీటి డ్రైన్ లు అంతర్గత పైప్లైన్లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రానికి తరలించనున్నారు. అయితే ధంసలాపురం వద్ద చేపట్టనున్న 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రానికి అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పుట్టకోట లో 9.5 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగు నీటి శుద్ధి కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వి. రంజిత్, ఇరిగేషన్ ఈఈ అనన్య, మునిసిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి ఈఈ టి. ధరణికుమార్, పబ్లిక్ హెల్త్ డిఈ కె. నవీన్ కుమార్, ఏఈలు నవ్య జ్యోతి, దివ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



# సిరి వివాహానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జడ్పిటిసి సభ్యులు

**- కట్టా అజయ్ కుమార్, పోచవరం సొసైటీ చైర్మన్ నర్వనేని పెద్ద అంజయ్య**



కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 14 : మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన వినుకొండ రాంబాబు విజయకుమారీల రెండవ కుమార్తె వినుకొండ సిరి వివాహానికి ముఖ్య అతిథిగా హాజరై వివాహ వేడుకల్లో ఆయన పాల్గొని వారు ఇచ్చిన విందును ఆరగించారు ఈ కార్యక్రమంలో పోచవరం సొసైటీ అధ్యక్షులు నర్వనేని పెద్ద అంజయ్య నర్వనేని చిన్న అంజయ్య చింతలపూడి భారిస్టర్ చావ భద్రం తాళ్లూరి శ్రీనివాస్ తాళ్లూరి అచ్చయ్య చిన్నకోరుకుండి రిటైర్డ్ ఏఎస్ఐ రామారావు వివిధ గ్రామాల నుండి వచ్చిన వివిధ పార్టీల నాయకులు కట్టా అనుచరులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల చిలక సర్పంచ్ శారద ని అభినందించిన బిజెపి నాయకులు



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) మండల పరిధిలోని ఉప్పల్ చిలక గ్రామ సర్పంచిగా పోటీచేసిన గెలిచిన గుగులో శారద చందు లను బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బండారు.నరేష్,మండల పార్టీ అభినందించారు.ఆదివారం గ్రామానికి చేరుకున్న బిజెపి నాయకులు 11తేదిన నిర్వహించిన స్థానిక ఎన్నికల్లో పోటీచేసిన బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి శారద కు గ్రామంలో వున్న బిజెపి నాయకులు బలపరిచారు.ప్రత్యర్థిపై మెజార్టీ ఓట్ల గెలిచిన సందర్భంగా ఆదివారం ఆమెను శాలువాలు కప్పి సన్మానించారు.అభినందించిన వారిలో బిజెపి మండలాధ్యక్షులు కవిడ మురళి,మండల కార్యదర్శి గుగులోతూ సోమ,దరియా సింగ్,కావిడ రాంబాబు,ఉపసర్పంచ్ భానోతు బాబు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ కంచుకోటలో ఎగిరిన కాంగ్రెస్ జెండా

**-ఫలించిన భూక్యా సురేష్ నాయక్ మంత్రం**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఆదివారం ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరవేసింది. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాలతో ఖమ్మం క్యాంప్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి కస్నా తండా ఎన్నికల ప్రచార ఇంచార్జి గా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ గారిని నియమించారు. సురేష్ నాయక్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా గారు మరియు వార్డ్ మెంబెర్ అభ్యర్థులు విజయం కోసం గడప గడపకి వెళ్లి అహర్నిశలు శ్రమించి పార్టీ ని విజయ తీరానికి తీసుకు వెళ్లి సిపిఐ పార్టీ కంచుకోటాలో కాంగ్రెస్ జెండా ని ఎగరవేశారు.ఈ పోరు లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా 286 ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొందారు. సిపిఎం, జనసేన, కాంగ్రెస్ పార్టీల వార్డ్ మెంబర్స్ వరసగా సిపిఎం 1,2, కాంగ్రెస్ 4,5,జనసేన 8వ వార్డులు గెలుచుకోగా, సీపీఎం

సూర్య
www.suryaa.com
సోమవారం 15 డిసెంబర్ 2025

# ఖమ్మం రూరల్ మండలంలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు

సిపిఐ...
1) పల్లెగూడెం( ఏకగ్రీవం)
2) దారేడు( ఏకగ్రీవం)
3) గూడూరు పాడు
4) పడమటి తండా

కాంగ్రెస్...
5) తల్లంపాడు
6) పోలిశెట్టి గూడెం
7) ఆరెంపుల
8) కస్నా తండా
9) పోలేపల్లి
10) మంగళ గూడెం
11) తనగంపాడు
13) ఆరె కోడు తండా

సిపిఎం...
14) పొన్నెకల్లు
15) ఏం,వి పాలెం
16) ఆరకోడు
17) కాచిరాజు గూడెం

టిఆర్ఎస్...
18)కొండాపురం
19)చింతపల్లి
20 తీర్దాల
21) కామంచికల్

సిపిఐ-4, కాంగ్రెస్-8,
సిపిఎం-4, టిఆర్ఎస్-4



చింతపల్లి గ్రామం- పేరు-
ఆర్ంపుల మరియమ్మ - బిఆర్ఎస్



గుండు శ్రీదేవి- బిఆర్ఎస్ - గొల్లపాడు




తీర్థాల గ్రామం - భూక్య శైలజ - బిఆర్ఎస్






సిపిఎం -అరకోడ్ -రమాదేవి




అరేంపుల గ్రామం- బండి సతీష్- కాంగ్రెస్



కాసనా తండా -కాంగ్రెస్ - బానోతు పాప



పోణేకల్ గ్రామం - కోటి శ్రీనివాసరావు-
సిపిఎం పార్టీ



దాసరి పద్మ- బిఆర్ఎస్-కొండాపురం గ్రామం



మేకల సత్యనారాయణ -కాంగ్రెస్ -మంగళ్లగూడెం



కుమ్మరి అంబేద్కర్-కాంగ్రెస్
-తాళంపాడు గ్రామం



వేగినాటి విజయ్ కుమార్ -సిపిఎం
- ఎం వెంకటయ్యపాలెం



సిపిఐ -దారేడు - బత్తుల వెంకటేశ్వర్లు



సిపిఐ - పల్లెగూడెం- ఏకగ్రీవం
-చుందూరు నృజన



సిపిఐ - పుచ్చకాయల శ్రీదేవి
- గూడూరు పాడు గ్రామం

# గులాబీ గూటికి చేరిన కాంగ్రెస్ నేతలు భూక్యా దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్

**- సాదరంగా స్వాగతించిన ఎంపీ వద్దిరాజు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి గండిపడింది. నియోజకవర్గంలో కీలకమైన టేకులపల్లి మండలంలో గట్టిపట్టున్న నేతలు భూక్య దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్ లు కాంగ్రెస్ పార్టీని వీడి ఆదివారం గులాబీ గూటికి చేరారు. ఈ ఇరువురు నేతలను ఎంపీ రవిచంద్ర.. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో ఫోన్లో మాట్లాడించారు. ఆయన సూచన మేరకు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఈ ఇద్దరు కీలకమైన నేతలను పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. నలభై ఏళ్ల పాటు కాంగ్రెస్ జెండాను మోసిన తన కుటుంబానికి సర్పంచ్ సీటు ఇవ్వమని ప్రాధేయపడ్డా.. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సీటు ఇవ్వకుండా మోసం చేశారనే మనో వేదనతో ఆ పార్టీని వీడి, బీఆర్ఎస్ లో చేరడానికి సిద్ధపడ్డ దళ్ సింగ్ నాయక్ ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈయనతో పాటు మరో కీలకమైన నేత, టేకులపల్లి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ కూడా కాంగ్రెస్ ను వీడి తిరిగి బిఆర్ఎస్ లో కొనసాగడానికి సిద్ధపడ్డారు. అదే విషయాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన పునరాహ్వానం పలికారు. ఈ మేరకు ఎంపీ రవిచంద్ర టేకులపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. వీరితోపాటు చుక్కాలబోడు తండా, ఎక్సైజ్ దాసు తండా లో ఏకగ్రీవంగా ఎన్నికైన 11 మంది గ్రామ వార్డు మెంబర్లు, సిపిఐ ఎంఎల్ పార్టీకి చెందిన మాజీ దళ కమాండర్ పూనెం నర్సయ్య లు కూడా ఎంపీ రవిచంద్ర సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, టేకులపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు



బొమ్మెర వరప్రసాద్, నాయకులు రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపల్లిని సన్మానించిన బానోత్ మంజుల మదన్ లాల్



**వైరాసూర్య ఆర్సి ః**
కేజీ సిరిపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శెట్టిపల్లి శ్రీనివాసరావు 153 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడంతో ఆదివారం బిఆర్ఎస్ జిల్లా నాయకురాలు బానోత్ మంజుల మదన్ లాల్ తో పాటు మండల బిఆర్ఎస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, గెలుపు ఓటములు సహజమేనని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె అన్నారు. ఆమె వెంట మేదరమెట్ల రాము, కామినేని శ్రీనివాసరావు, కొత్త వెంకటేశ్వరరావు, పారుపల్లి నాగం,గుజ్జర్లపూడి దేవరాజు, దొంతబోయిన చింతయ్య, అప్పం సురేషు, వల్లపు రాము, బత్తుల వెంకటేష్, వల్లపు రాము (సోమవరం) మడిపల్లి కృష్ణ, నల్లగొండ నాని, కారుకొండ బోసు, తోటకూర రాము, అయినాల కనకరత్నం, తన్నీరు జ్యోతి, తదితరులు ఉన్నారు.

# ఉప సర్పంచ్‌కి ఘన సన్మానం




**బోనకల్, డిసెంబర్ 14 సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక బోనకల్ గ్రామంలో డిసెంబర్ 11న జరిగిన సానిక సంస్థల ఎన్నికల్లో బోనకల్ సర్పంచ్ అభ్యర్థి బానోతు జ్యోతితో పాటు 10 వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించిన మాజీ జడ్పిటిసి, ఉప సర్పంచ్ బానోతు కొండాను ఆదివారం శాంతి నిలయం నిర్వహకురాలు సిస్టర్ అల్ఫీ, సిబ్బంది శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిస్టర్ ఎల్ఫీ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బోనకల్ గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్ బానోతు జ్యోతి, బానోతు కొండ దంపతులతో పాటు వార్డు సభ్యులను అభినందించారు. గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సన్మాన గ్రహీత ఉప సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ... తమను ఎంతో ఆదరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించిన బోనకల్ గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# -సర్పంచ్ లను అభినందించిన కురుమ సంఘం నాయకులు

**-కురుమలు ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించవచ్చు..మల్లేశం**
**-విద్యాతో మాత్రమే సామాజిక అభివృద్ధి...నర్రి మారయ్యా**





**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
మండల పరిధి లోని చిన్నగోపతి,కొణిజర్ల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసి గెలిచిన అభ్యర్థులను ఖమ్మం జిల్లా కురుమ సంఘం నాయకులు అభినందించారు.చిన్నగోపతి గ్రామంలో సవల్ల నాగేశ్వరరావు,కొణిజర్ల గ్రామంలోగూదే పుష్పవతి నూతన సర్పంచులు గా ఎన్నుకున్న సందర్భంగా ఆదివారం కురుమ సంఘం జిల్లా నాయకులు వారిని అభినందించారు.ఈసందర్భంగా కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నం మల్లేశం కురుమ,మాయరా గంగయ్య మాట్లాడుతూ..సామాజిక రాజకీయ ,ఆర్థిక రంగాలలో కురుమ సంఘం కుటుంబాలు వెనకబడ్డారని ఇప్పుడిప్పుడే కొంతమేరకు రాజకీయ చైతన్య వచ్చిందని అందరి సహకారంతో గెలిచిన అభ్యర్థులను ఉద్దేశించి ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజాప్రతినిధులుగా ఒక్కసారే అవకాశం రాదని క్రమేపి గ్రామంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తు, అందరినీ కలుపు పోతూన్నవారిని ప్రజల ఆదరిస్తారని వారు సూచించారు.ఓట్లు సమయంలో మాత్రమే పార్టీ విభేదాలు ఆలోచనతో ఎవరికి వారే గెలవాలని ప్రచారం చేస్తారు అంతే తప్ప గెలిచిన తర్వాత గ్రామస్తులంతా తనవాల్లుగా భావిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. వెనుకబడిన కులాల జాబితాలో ఉన్న మన కురుమ జాతి ఉన్నతమైన స్థాయికి ఎదగాలంటే అది కేవలం విద్యతో మాత్రమే ఉంటుందని, పిల్లలను బాగా చదివించాలని,విద్యార్థుల బౌష్యత్ కొరకు రాష్ట్ర సంఘం అనేక కార్యక్రమాలు చేస్తున్నారని,మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం చేస్తూ అభినందిస్తున్నారని కురుమ సంఘం విద్య కమిటీ జిల్లా చైర్మన్ నర్రి మారయ్య తెలిపారు.మెడిసిన్,సివిల్స్ చదువుకునే పేద విద్యార్థుల చదువు కోసం లక్షల రూపాయలు అందించి ప్రోత్సహిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం గెలిచిన సర్పంచులను, వార్డు మెంబర్లను శాలువుల కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గొర్రెల మేకల కాపర్ల సహకార సంఘం మాజీ కార్యదర్శి గూదే భద్రయ్య,కురుమ సంఘం జిల్లా ప్రధాన పగడాల మధు, మాజీ సర్పంచ్ సవల ముత్తయ్య, గూదే ఉపేందర్,వార్డు మెంబర్లు బండారు వీరభద్రం బండారు వెంకన్న,చింతల నరసింహ,సామాజిక సేవాకర్త పగడాల నగేష్,బండారుకృష్ణ, ఆదినారాయణ,మాజీ ఉపసర్పంచ్ బండారు మల్లయ్య, సవల లాలయ్య,ఆలూరి హనమయ్య, వీరాంజనేయులు, శ్రీనివాసరావు ,దేవర వెంకన్న,చిన్నవెంకటి, బసవయ్య,ముత్తయ్య, బండారు లాలయ్య తదితరులు గెలిచిన అభ్యర్థులను సన్మానించారు.

# కిష్టారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

**-నరుకుళ్ళ రాజేశ్వరి ప్రచారానికి గ్రామస్తుల బ్రహ్మరథం.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
నియోజకవర్గంలోని రాజకీయ విజ్ఞతకు పేరుగాంచిన మేజర్ పంచాయతీ కిష్టారం గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీకి తలపడుతున్న అభ్యర్థులు పోటాపోటీ ప్రచారం కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నరుకుళ్ళ రాజేశ్వరి ఆదివారం గ్రామంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని 10,11,12 వ వార్డులలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రచారం ప్రారంభించిన మొదటి రోజు నుండి గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ గ్రామంలోని ఏళ్ల తరబడి పేరుకుపోయిన సమస్యలను గుర్తిస్తూ తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ప్రచారానికి ప్రముఖ పార్టీల కార్యకర్తలు, నాయకులు నరుకుళ్ళ రాజేశ్వరి తో ర్యాలీలో పాల్గొని గ్రామస్తుల ఓట్లను అభ్యర్థిస్తున్నారు.ఈ ప్రచారానికి గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. ప్రచారంలో భాగంగా రాజేశ్వరి మాట్లాడుతూ సింగరేణి ప్రభావంతో కిష్టారం అనేక అవస్థలు పడుతుందని, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిధులు సేకరించి గ్రామంలో నిర్వీర్యమైన డ్రైనేజీ వ్యవస్థను, త్రాగునీటికి ఆర్.ఓ ప్లాంట్ల నిర్మాణం చేపడతానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో నరుకుళ్ళ అప్పారావు, మాజీ సర్పంచ్ మలకలపాటి విష్ణువర్ధన్ రావు, రావి నాగేశ్వరరావు, నరుకుళ్ళ రవి, గుడ్లూరు రవి, కొలపనేని ధనుంజయ్, మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి రాజు, పాలకుర్తి ప్రభాకర్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

**-కొన్నసాగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ... గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు**
**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**











ఖమ్మం (సూర్య బ్యూరో): జిల్లాలో జరుగుతున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు, తీర్థాల, గోళ్ళపాడు, ముదిగొ ండ, నేలకొడపల్లి, ముజ్జిగుడెం,రాజేశ్వరపురం, కూసుమంచి, జల్లేపల్లి, దమ్మాయిగూడెం, తిరుమలాయపాలెం గ్రామాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీంచారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని పేర్కొన్నారు. ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారం దరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు ఎన్నికల అధికారులు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షించారని అన్నారు.ఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేం దుకు గ్రామాలలో ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఎక్కువ మందిని గుంపులుగా లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందుస్తుగానే బైండోవర్ చేసినట్లు తెలిపారు.

# రెండవ విడత పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుధామా రావు

**-ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాలలో పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సాధారణ ఎన్నికల పరిశీలకులు**








ఖమ్మం (సూర్య బ్యూరో): రెండవవిడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆదివారం సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు మాట్లాడుతూ జిల్లాలో రెండవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ప్రజలు స్వచ్ఛందంగా, పెద్ద ఎత్తున వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. పోలింగ్ అనంతరం వెను వెంటనే కౌంటింగ్ ప్రక్రియ చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు.ఈ పర్యటనలో తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ వనబోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దీపక్ చౌదరి



ఖమ్మ (సూర్య బ్యూరో): ఖమ్మం లో జరిగిన ఆటో యూనియన్ వర్కర్స్ వనభోజన కార్యక్రమానికి ఖమ్మం కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ కుమార్ దీపక్ చౌదరి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో యూనియన్ నాయకులు వనబోజన కార్యక్రమాలు నిర్వహించడం వలన ఐక్యత పెరిగి సమస్యల సాధనకు కృషి చేయవచ్చునని తెలిపారు. ఏడాది లో ఒకసారి అందరూ కలిసి వన సమారాధన జరుపుకోవడం సంతోష దాయకమన్నారు.

# మేయర్ నివాసంలో పరామర్శించిన మంత్రి తుమ్మల





ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారి నివాసంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు పరామర్శించారు. మేయర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మేయర్ కుటుంబ సభ్యులతో కూడా మంత్రి మాట్లాడారు.వారితోపాటు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ చౌదరి మందడపు మనోహర్ లక్ష్మి,మిక్కిలినేని నరేంద్ర,సుధాకర్,నరాల నరేష్, కృష్ణ, తదితరులు ఉన్నారు

# సమస్యాత్మక గ్రామాలలో పర్యటించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్





ఖమ్మం (సూర్య బ్యూరో): సమస్యాత్మక గ్రామాలలో పోలింగ్ సరళి, బందోబస్త్ ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా-అర్డర్ ప్రసాద్ రావు పరిశీంచారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ రెండో దశ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామలైన గంధసిరి, చేగొమ్మ, చెరువుమాదారం, తల్లంపాడు పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ సందర్శించి ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు సూచించారు.

# జక్క పల్లి కృష్ణ మూర్తి పార్థివ దేహానికి నివాళులర్పించిన నాగండ్ల దీపక్ చౌదరి



ఖమ్మం (సూర్య బ్యూరో):. 45వ డివిజన్ మామిళ్లగూడెం నివాసి జక్కపల్లి కృష్ణమూర్తి మరణించడం జరిగింది. ఆయన మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నవదుర్గ ఆలయంలో హోమగుండం మహోత్సవం



**ఇల్లందు ఆర్.సి, సూర్య(మేజర్‌న్యూస్)-** ఇల్లందు ఆర్‌ఎన్‌ఆర్ కాలనీలో నవదుర్గ అమ్మవారి ఆలయమందు ఈ నెల 16 సాయంత్రం 6 గంటల నుండి హోమగుండ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందనీ నిర్వాహకులు రామ్ లాల్ పాసి తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అల్పాహారం ఇవ్వబడుతుందని తెలిపారు.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆర్.ఎన్.ఆర్ కాలనీ నవదుర్గ మారమ్మ తల్లి ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

### పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు



**గుండాల,సూర్య(మేజర్‌న్యూస్) –** ఈనెల 17వ తారీఖున జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం కాచనపల్లి, చెట్టుపల్లి, శంభుని గూడెం, లింగగూడెం, రోళ్లగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాచనపల్లి అభ్యర్థి బోడ వెంకట్రాం, చెట్టుపల్లి అభ్యర్థి ఢిల్లీ వసంతరావు, శంభుని గూడెం అభ్యర్థి ఈసం సుమలత, లింగగూడెం అభ్యర్థి కుంజ కృష్ణ, రోళ్లగడ్డ అభ్యర్థి దుగ్గి జ్యోతి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించిన అనంతరం ఆయా గ్రామపంచాయతీలో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కరించడంతోపాటు అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఖదీర్, దార అశోక్, పొంబోయిన ముత్తయ్య, చాట్ల పద్మ, ఈసం సుధాకర్, ఈసం రాజబాబు, అబ్దుల్ నభి, వాజీద్, ఇస్రార్, కాసీం, బొంగు చంద్రశేఖర్, పల్లపు రాజేష్, మండలోజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16న ఖమ్మం,భద్రాద్రి జిల్లాల బాక్సింగ్ టీమ్స్ ఎంపిక

### బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** ఈనెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు హైదరాబాద్ లోని షేక్ పేట్ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర సీనియర్స్ పురుషుల,మహిళల పోటీలలో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సీనియర్స్ పురుషుల, మహిళల బాక్సింగ్ టీమ్ లను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్, న్యాయవాది యెర్రా కామేష్ తెలిపారు. ఆదివారం జిల్లా బాక్సింగ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కామేష్ మాట్లాడుతూ తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సీనియర్ పురుషులు 47కేజీల నుండి 90ప్లస్ కేజీల వరకు 10 విభాగాల్లో, మహిళల 45కేజీల నుండి 80ప్లస్ కేజీల వరకు 9విభాగాల్లో పోటీలు నిర్వహించి రాష్ట్ర జట్టు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున అర్హత కలిగిన బాక్సర్లు ఈనెల 16వ తేదీన ఉదయం 8గంటల లోపు కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో రెండు జిల్లాల బాక్సింగ్ క్రీడాకారులు వయస్సు నిర్ధారణ ధ్రువపత్రం తీసుకుని హాజరు కావాల్సిందిగా కోరారు.మరిన్ని వివరాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్ 9885442131,ఖమ్మం జిల్లా వివరాలకు మాలోత్ రాజా 9949083202 కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగుల రవికుమార్, గజ్జెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతారం గ్రామ అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తా

### స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఈసం స్రవంతి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని అనంతారం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా ఈసం స్రవంతి ఎన్నికల బరిలో నిలిచారు.బిఆర్ఎస్, టిడిపి, సిపిఐ పార్టీలు బలపరిచిన స్వాతంత్ర అభ్యర్థిగా స్రవంతి అనంతారం గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజం పట్ల పూర్తి అవగాహన కలిగిన కలిగిన యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.యువత ప్రజా ప్రతినిధులుగా ఉంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని స్రవంతి పేర్కొన్నారు.అనంతరం గ్రామంలో ప్రజలు తరచూ తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని వారికి కనీస వ్యక్తిగత ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంలో ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యం వహించారని ఆమె తెలిపారు. తనను సర్పంచ్‌గా ఆశీర్వదిస్తే గ్రామంలో తరచూ హెల్త్ క్యాంపులు నిర్వహించి వారికి ఉచిత వైద్యం అందే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతారం గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని తాను సర్పంచ్ గా ఎన్నికైన వెంటనే సమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని,సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఆదిక్యంతో సర్పంచ్‌గా గెలిపించాలని స్రవంతి మనవి చేశారు.ఈ కార్యక్రమంలో యదలపల్లి వీరభద్రం, యల్లంకి కృష్ణయ్య, కుంజా రవి, ఉప్పెందర్, రాధాకృష్ణ తదితరులు స్రవంతి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.



# ఇల్లందు ఏరియా ఆసుపత్రిలో 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు





**ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి ఇల్లందు ఏరియా ఆసుపత్రిలో 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ డాక్టర్ పి.రామేష్ బాబు, డి.వై.సి.యం.ఓ ఆర్.కే 8 డిస్పెంసరి, ఏరియా జి.యం వి.కృష్ణయ్యతో పాటు ఇతర కమిటీ సభ్యులు, ఏరియా అధికారులు, ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయి0చారు. తదుపరి హాస్పిటల్ బెడ్స్, రక్త పరీక్ష, ఎక్స్ రే గదులు, పి.యం.ఇ రికార్డ్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల ఆరోగ్య విషయంలో మరిన్నిజాగ్రత్తలను తీసుకోని వచ్చి0దని, ప్రతి ఉద్యోగి ఆరోగ్యపరమైన రికార్డ్స్‌ను సులభంగా కనిపెట్టుటకు సింగరేణి హాస్పిటల్ మేనేజ్ మెంట్ అనే అప్లికేషన్ ద్వారా డిజిటల్ చేసిందని దీనిపై హాస్పిటల్ సిబ్బందికి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే వారితో ఆప్యాయంగా మాట్లాడాలని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తదుపరి తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.ఆర్.భాను ప్రసాద్‌రావు, ఇతర కమిటీసభ్యులు పి.రమేష్ బాబు(డివై.సియంఓ), పి.హరిశంకర్, డి.జి.యం(ఐ.టి), డాక్టర్ పి.శేషగిరిరావు మెడికల్ సుపరిడెంట్, ఏరియా (డివై.సియంఓ) వెంకట నరసింహారావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# పాలకవర్గ పార్టీలను ఓడించండి

### న్యూ డెమోక్రసీ అభ్యర్థిని గెలిపించండి




**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) –** ఈనెల 17వ తేదీన జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలకవర్గ పార్టీలను ఓడించి న్యూ డెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పునెం శ్రీనివాస్, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య దొర, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, సిపిఎం మండల కార్యదర్శి తోలెం చిన్న మల్లయ్య పిలుపునిచ్చారు. గుండాల గ్రామపంచాయతీ న్యూ డెమోక్రసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోరం సీతారాములు విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం గుండాల మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు గుండాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేసిన కోరం సీతారాములు పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొని పోయాడని, గుండాల గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు ప్రభుత్వంతో కొట్లాడి లక్షలాది రూపాయల నిధులతో గుండాల గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడ్డాడని, తిరిగి న్యూ డెమోక్రసీ పార్టీ కోరం సీతారాములు కు టికెట్ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని, కష్టజీవి పేద ప్రజల సమస్యలు పరిష్కరించే వ్యక్తి కోరం సీతారాములను ఈసారి తిరిగి కోరం సీతారాములు కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కొన్ని పాలకవర్గ పార్టీలు అధికారాన్ని ఉపయోగించి లక్షలాది రూపాయల డబ్బు పంపిణీ చేసి గెలవాలని కుయుక్తులు పన్నుతున్నాయని ఇట్లాంటి కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు అరెం నరేష్, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య,పెండకట్ల పెంటన్న, పర్శక రవి, ఈసం మంగన్న, పాయం ఎల్లన్న, బానోతు లాలు, మానాల ఉపేందర్, భూక్య వెంకన్న, కల్తీ నరసింహారావు, తాటి రమేష్, అరెం రామారావు, టిఆర్ఎస్ నాయకులు గడ్డం వీరన్న, పొంబోయిన సుధాకర్, అన్న పంపిస్తా ఈసం పాపారావు, పొంబోయిన హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం పంచాయితీ సర్పంచ్‌గా మాలావత్ నాగమణి విజయం

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ మండలాపరిధిలోని నాగారం గ్రామపంచాయితిలో జరిగిన 2వ విడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి మాలావత్ నాగమణి సర్పంచ్ గా ఘన విజయం సాధించారు.



# జాతీయ స్థాయిలో పాల్వంచ కీర్తిపతాక ఎగురవేసిన అన్నం వెంకటేశ్వర్లు




**పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్)–** 29వ జివికే ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్‌లో 55 సంవత్సరాలు పైబడిన విభాగంలో పాల్వంచకు చెందిన సీనియర్ టెన్నిస్ క్రీడాకారుడు అన్నం వెంకటేశ్వర్లు హైదరాబాద్‌కు చెందిన మూర్తితో కలిసి డబుల్స్ విభాగంలో జాతీయ స్థాయి విజేతలుగా నిలిచి పాల్వంచకు గర్వకారణంగా మారారు.గత ఆరు నెలలుగా కొనసాగుతున్న ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో ఇప్పటికే ఐదుసార్లు విజేతలుగా నిలిచిన అన్నం వెంకటేశ్వర్లు, మూర్తి జంట, జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నరసింహా రెడ్డి, శ్రీకాంత్ జంటను మట్టికరిపించి మరోసారి తమ ప్రతిభను నిరూపించారు.ఈ విజయానికి గుర్తింపుగా టోర్నమెంట్ నిర్వాహకులు జివి కృష్ణారెడ్డి చేతుల మీదుగా కప్పు, ప్రైజ్ మనీ అందజేశారు. ప్రత్యేకంగా, టోర్నమెంట్ తొలి రోజున గుండెపోటుతో అకాల మరణం చెందిన క్రీడాకారుడు అంగిరేకుల శ్రీనివాసరావు స్మృతికి ఈ కప్పును అంకితం చేస్తున్నట్లు అన్నం వెంకటేశ్వర్లు ప్రకటించడం అందరి హృదయాలను కదిలించింది. పాల్వంచకు చెందిన ఒక సీనియర్ క్రీడాకారుడు జాతీయ స్థాయిలో ఈ స్థాయి విజయం సాధించడం ప్రాంతానికి గర్వకారణమే కాకుండా, యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచింది. వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, క్రమశిక్షణ, కృషి, అంకితభావం ఉంటే ఏ వేదికనైనా జయించవచ్చని అన్నం వెంకటేశ్వర్లు మరోసారి నిరూపించారు.ఈ విజయం పాల్వంచ క్రీడా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, భవిష్యత్‌లో మరిన్ని జాతీయ విజయాలు సాధించాలని క్రీడాభిమానులు, స్థానికులు అభినందనలు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** రెండవ విడుత పోలింగ్‌నకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను తెలుసుకుంటూ ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. మండలంలోని రుద్రంపూర్, గౌతమ్ పూర్, చుంచుపల్లి తండా, బాబు క్యాంప్,రామాంజనేయ కాలనీ, గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు పలు సూచనలు చేశారు.రెండవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు,సిబ్బంది సమర్ధవంతంగా తమ విధులను నిర్వర్తించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

# ఇరుముడి ప్రియనే..శరణమయ్యప్ప







### అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన శివాలయం

**మణుగూరుఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్) –** హరిహరసుతుడు అయ్యప్పస్వామి దీక్షాదారుల శరణుఘోషతో మణుగూరు కాకతీయుల కాలంనాటి శ్రీ నీలకంటేశ్వరస్వామి ఆలయం మార్మోగింది.ఆలయ ఆవరణలోని శివాలయం పీఠం సట్టు యాకయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి మహోత్సవాన్ని ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా నిత్య పూజలో భాగంగా అగ్రగామి గణపతి, షణ్ముఖ, అలంకార ప్రియునికి అష్టోత్తర శతనామావళి నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కన్నె స్వాములతో మొదలుకొని గురుస్వాముల వరకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప మాలదారుల బంధుమిత్రులతో శివాలయం స్వామియే శరణం అయ్యప్ప అంటూ నామస్మరణంతో ఆలయం మారుమ్రోగింది. ఇరుముడి మహోత్సవాన్ని తిలకించేందుకు పట్టణ ప్రముఖులు హాజరై పవిత్రమైన ఇరుముడికి పూలమాలలు వేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. మండల దినములు నియమ నిష్ఠలతో, ఎంతో భక్తి శ్రద్ధలతో గురుస్వామి ఆధ్వర్యంలో 40 మంది అయ్యప్ప దీక్షలు చేపట్టారు. ఇరుముడి కార్యక్రమం ముగిసిన అనంతరం మాలదారులు ఇరుముడి ప్రియుడు అయ్యప్పను దర్శించుకునేందుకు శబరిమల బయలుదేరారు.కార్యక్రమంలో గురుస్వాములు మరెడ్ల విద్యాసాగర్ రెడ్డి, నూ తలపాటి నాగేశ్వరరావు, బోడ బాలాజీ, పెరు స్వాములు అనుమాండ్ల నరేంద్ర రెడ్డి, కనుకు రమేష్, గద, గంట, కత్తి, కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకు కృషి



**చుంచుపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) –** మండలపరిధిలో జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికలలో రెవిన్యూ శాఖ గృహ నిర్మాణ శాఖ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రామ సహాయం రఘు రామ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థుల మరియు వార్డ్ సభ్యులగెలుపు కోసం ఓటర్ల ను పోలింగ్ బూత్ లకు తరలించి వోటింగ్ ను అభ్యర్థులకు వేసే విదంగా ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడం జరిగింది.దీనిలో భాగంగా అన్ని వార్డులు, సర్పంచ్ అభ్యర్డులు మెజారిటీ సభ్యులు గెలవడానికి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి రజాక్ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో సకినాల సమ్మయ్య, డేవిడ్ రాజు, మల్లారపు,కొమరయ్య,చిలక రాజయ్య, చిరంజీవి, రమాకాంత్, రామకృష్ణ, వై రామారావు, సాగర్, జక్కుల సత్యరాయణ, మంద సంజీవ్, మంతెన శాంతి, మురళి, రమేష్, శ్రీనివాస్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# వెంగనపాలెం అభివృద్ధి కోసం పార్టీలకతీత ప్రచారం



### స్వతంత్ర అభ్యర్థి అంగోతు రామారావుకు పెరుగుతున్న ఆదరణ

### మాలమహానాడు, జెఎన్‌టియుహెచ్,జెఎసి సంపూర్ణ మద్దతు

### ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని రామారావు మనవి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని వెంగన్నపాలెం గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంగోత్ రామారావు ఆదివారం ప్రచారాన్ని ముమ్మరం చేసారు. రామారావు కు పార్టీలకు అతీతంగా యువత, ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. అంగోతు రామారావు ను భారీ ఆదిక్యంతో గెలిపించాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మంద రంజిత్ కుమార్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలని కోరారు.మాల మహానాడు జేఎన్టీయూహెచ్,జేఏసీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని రంజిత్ కుమార్ పేర్కొన్నారు. వెంగన్నపాలెం గ్రామ కాలనీలో అనేక ఏళ్లుగా ప్రజలకు నీటి సరఫరా సజావుగా జరగడంలేదని, గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే వెంగనపాలెం గ్రామంలో నెలకొన్న సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో రాజకీయ పార్టీలు నిర్లక్ష్యం వహించాయని విమర్శించారు. నేడు యువత ప్రజలు గ్రామ అభివృద్ధిని కోరుకుంటున్నారని రామారావు అన్నారు. గ్రామ సమస్యలపై అవగాహన ఉన్న తనను ప్రజాప్రతినిధిగా గెలిపిస్తే గ్రామ అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్య, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వెంగన్నపాలెం గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని అంగోతు రామారావు ప్రజలను కోరారు.ఈ నెల17న జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఉంగరం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని స్వాత్రంత్ర అభ్యర్థి అంగోత్ రామారావు ఓటర్లను అభ్యర్థించారు.రామారావు కు మద్దతుగా గ్రామంలోని యువత ప్రజలు అధిక సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలతో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

### ప్రత్యర్థుల కంటే భిన్నంగా రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా చీరలు

### పంచాయతీ వ్యాప్తంగా ప్రచారంలో దూకుడు పెంచిన కాంగ్రెస్ అభ్యర్థి వాసం సుస్మిత



**ఆళ్లపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** ఆళ్లపల్లి మండల గ్రామ పంచాయితీ పరిధిలోని రాయిగూడెం చింతొల్లగుంపు మైలారం, లక్ష్మీపురం సీతారాంపురం కొమ్ముగూడెం పలు గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి వాసం సుస్మిత ప్రచారం జోరందుకుంది. ప్రత్యర్థి అభ్యర్థుల కంటే భిన్నంగా వినూత్నంగా రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బతుకమ్మ చీరలతో మహిళలకు కుంకుమ బొట్టును పెట్టి మహిళలందరూ ఓటువేయాలని అభ్యర్థిస్తున్నారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డితో పాటు సహకారం మంత్రివర్గం ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉమ్మడి గుండాల ఆళ్లపల్లి మండలాల్లోని అభివృద్ధి అవధులు లేకుండా చేసేందుకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అహర్నిషలుగా కృషి చేస్తున్నారని కొనియాడారు. పంచాయతీ పరిధి గ్రామాలలోని ప్రజలు ఫుట్ బాల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తండోప తండాలుగా బతుకమ్మ చీరలతో పంచాయతీలోని మహిళలు గడపగడపకు తిరిగి మహిళల ఓటర్లను ఆకర్షించారు ప్రచార కార్యక్రమంలో పాలుపంచుకున్నా వాళ్ళు ఆళ్లపల్లి మండల సీనియరు నాయకులు మహమ్మద్ అతహార్, వాసం శ్రీకాంత్,నులకతాటి శ్రీను, కరకపల్లి సుధాకర్, భరత్,శ్రీనాథ్, సుమన్, సత్యం, జీవనజ్యోతి, వినోదా, పానుగంటి మంగ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం 15, డిసెంబర్, 2025

# ప్రధాన అభ్యర్థికి రెబల్ అభ్యర్థి మద్దతు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని కొప్పురాయి పంచాయతీ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా సర్పంచ్ బరిలో నిలిచిన ఇరప నరసయ్య పోటీ నుంచి విరమించుకొని కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చింత కళ్యాణ్ కు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు కొప్పురాయిలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఉమ్మడిగా కూర్చొని చర్చించి కలిసికట్టుగా ఉండేందుకు ఏకాభిప్రాయానికి వచ్చామన్నారు. కళ్యాణి భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఇక్కడ ఎవరితో పోటీ లేదని గెలుపు ఖాయం అన్నారు. అభ్యర్థి చింత కళ్యాణ్ మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య యువతరం ముందుకు రావాలని తనను బరిలో నిలిచారని వెల్లడించారు. ఇరప నరసయ్య తన సొంత నిర్ణయంతో పోటీ నుంచి తప్పుకొని తనకు మద్దతు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. పది వార్డుల్లో తమ పార్టీ నుంచి అభ్యర్థులు పోటీలో ఉన్నారని మిగతా పార్టీలు అరకొర వార్డుల్లో పోటీలో నిలిపారన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. యువకులకు పెద్దపీట వేసి గ్రామాభివృద్ధిని చేసేందుకు తోడ్పడుతుందని వెల్లడించారు. కళ్యాణ్ ఇప్పటికే పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ప్రణాళిక తయారు చేసుకొని సిద్ధంగా ఉన్నారని తెలిపారు. యువకునీ గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జరుగుతున్న ఎన్నికలను గ్రామపంచాయతీ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికలలో 17వ తారీఖున చింత కళ్యాణ్ బ్యాట్ గుర్తుకి అలాగే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వార్డు మెంబర్లకి అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి మా లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జార సమ్మక్క, నాయకులు జారమంగయ్య, కల్తీ శ్రీను, గుగులోతు లక్ష్మణ్, జార రవీందర్, పూనేమ్ వెంకట్, చీమల భద్రయ్య, కుంజ రవి, జార రామకృష్ణ, కుంజ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్యారం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పూనెం స్వర్ణలతను గెలిపించండి

### ఎమ్మెల్యే కో కనకయ్య





**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్‌న్యూస్) -** ఇల్లందు మండలం లోని మాణిక్యారం గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న పూనం స్వర్ణలతను గెలిపించుకోవాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసి ప్రజల అధికారంలోకి తీసుకొచ్చారనీ అన్నారు.ప్రజలు ఆశించినట్లుగానే ఇందిరమ్మ ఇల్లు ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సన్నబియ్యం,సన్నవడ్లకు బోనస్ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రాష్టం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ముందుకు సాగుతున్నామని అన్నారు.మాణిక్యారం గ్రామం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వర్ణలత ను గెలిపించుకుంటే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందనీ25 సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి ఈ ప్రాంతానికి ఏం చేశారో ప్రజలందరికీ తెలుసునన్నారు. మధన్నకి ఈ సందర్భంగా ఒక విషయం తెలియజేస్తున్నాను 30 సంవత్సరాలుగా యునాన్మస్ ప్రక్రియలో రాజ్యమేలుతున్నారు. ఈ ప్రాంతానికి చేసి మీరు చేసిన మంచి ఏంటో నిరూపించాలి మేము చేసిన మంచి ఏంటో నిరూపించడానికి బహిరంగ చర్చకు సిద్ధం,మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. తాను 2014లో ఎమ్మెల్యే అయినప్పటి నుండి నేను ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాను, ఈ గ్రామంలో అంతర్గత రోడ్లు వేశాను, విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేశాను, మసివాగు నుండి మాణిక్యారం వరకు డబల్ రైన్ రోడ్డు నిర్మించాననీ అన్నారు.పోటీ చేస్తున్న ఇండిపెండెంట్, ప్రజాపందా, న్యూ డెమోక్రసీ ,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మీ ఇంటికి వస్తే మీకు ఓటు వేస్తే మీరు ఈ ప్రాంతాన్ని ఏ అభివృద్ధి చేస్తారు అని నిలదీయండని అన్నారు.అధికారంలో మన ప్రభుత్వ ఉన్నది ఇక్కడ ఎమ్మెల్యేగా నేనున్నాను అధికార పార్టీ అభ్యర్థిని గెలిపించండి అధికార పార్టీ అభ్యర్థి గెలుపుతోనే మన ప్రాంతాల అభివృద్ధి చెందుతాయి మేలు జరుగుతుందనీ అన్నారు.విద్యావంతురాలు .. ఉత్సాహంగా ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతో బరిలో ఉంటున్న పూనే స్వర్ణలత సంతోష్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించే బాధ్యత మీరు తీసుకోండి, ఈ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటాననీ ఎమ్మెల్యే అన్నారు.

# గులాబీ నిధులతోనే ఇల్లందు మండల అభివృద్ధి





### మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్‌న్యూస్) -** ఇల్లందుమండల అభివృద్ధి గులాబీ ప్రభుత్వంలోనే జరిగిందని మాజీ శాసన సభ్యురాలు హరిప్రియ అన్నారు. స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎస్పీ బస్తీలో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. ఇల్లందు మండల పరిధిలోని సి.ఎస్.పి బస్తీ గ్రామపంచాయతీలో భారత రాష్ట్ర సమితి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోడ మౌనిక, వార్డు మెంబర్ల గెలుపును కాంక్షిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి ఆనాటి భారత రాష్ట్ర సమితి పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించడం జరిగింది. ఇల్లందు నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన వారు ఇల్లందు నియోజకవర్గానికి చేసింది ఏమిటి అని ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిధులను మంజూరు చేసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఆనాటి గులాబీ ప్రభుత్వమే అని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గానికి చేసింది ఏమిటి అని ధైర్యంగా ప్రశ్నించండి అని ఓటర్లకు సూచించారు. తమ హయాంలో తీసుకువచ్చిన అభివృద్ధి పనులను తమ ఖాతాలో వేసి ప్రజలను మభ్య పెట్టే విధంగా పనిచేస్తున్నారే తప్ప నియోజకవర్గానికి తీసుకువచ్చింది ఏమిటని ఆలోచించుకోవాలి అని ఓటర్లకు సూచించారు. మొక్కుబడిగా నియోజకవర్గంలో తిరుగుతూ ఉన్నారే తప్ప ఏనాడు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో లేరని, సీఎస్పీ బస్తీ కోసం ఎన్నో నిధులు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగిందని, ప్రతి ప్రాంతానికి కూడా రోడ్లు, డ్రైనేజీలు వీధి దీపాలతో పాటు తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ అందించిన సంక్షేమాన్ని ప్రతి గడపగడపకు అందించడం జరిగిందని, కేవలం మార్పు పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు తప్ప, ఈ దగాకోరు ప్రభుత్వంతో ప్రజలకు ఒరిగింది ఏదీ లేదు అని, ఇప్పటికైనా ఆలోచించి ఓటేయాలని అభివృద్ధికి అండగా నిలిచి స్థానికంగా మీ కష్టసుఖాలలో అండగా ఉండే సర్పంచ్ అభ్యర్థిని, వార్డు మెంబర్లను గెలిపించుకొని కెసిఆర్‌కి బహుమతిగా ఇవ్వాలని, కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించి శక్తివంచన లేకుండా కృషిచేసి, ఏదైతే మార్పుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందో అదే మార్పుని రుచి చూపించి సర్పంచ్ స్థానాన్ని మరియు వార్డు మెంబర్ల స్థానాన్ని గెలిపించుకొని తీరాలి అని తెలియజేశారు. నాటి గులాబీ ప్రభుత్వంలో ప్రతి ఒక్క సంక్షేమ పథకం ప్రతి ఒక్క ఇంటికి చేరుతుందని మీ కళ్ళ ముందు కనబడుతున్న అభివృద్ధికి మీ ఇంటికి చేరిన సంక్షేమానికి పట్టం కట్టి గెలుపు దిశగా భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ మరియు మండల భారత రాష్ట్ర సమితి కుటుంబ సభ్యులు,ముఖ్య నాయకులు, కీలక నేతలు, టౌన్ మహిళా విభాగం, యూత్ విభాగం పాల్గొన్నారు.

# మూడవ విడత ఎలక్షన్‌కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

### ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఇల్లందు డీఎస్పీ చంద్రబాను



**టేకులపల్లి,సూర్య(మేజర్‌న్యూస్) -** మండలంలో మూడో విడతలో జరగబోయే పంచాయితీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు ఇల్లందు డిఎస్పి చంద్రబాను, టేకులపల్లి సిఐ సత్యనారాయణ, టేకులపల్లి ఎస్సై రాజేందర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆదివారం మండలంలోని రాంపురం గ్రామ పంచాయతీలో పలు పార్టీల రాజకీయ నాయకులతో ఇల్లందు డిఎస్పి చంద్ర భాను, టేకులపల్లి సిఐ సత్యనారాయణ, ఎస్సై రాజేందర్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి పెట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పిస్తామన్నారు, ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం వంటి వాటితో పట్టుబడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలే గెలిపిస్తాయి

### దొంగ హామీలను ప్రజలు నమ్మరు

### గుండాల సర్పంచ్ అభ్యర్థి ఈసం శంకరన్న



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -** అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించి నడిపించిన చరిత్ర సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి ఉందని ప్రజా ఉద్యమాలే గుండాల గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తాయని దొంగ హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని గుండాల గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి ఈసం శంకరన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 30, 40 సంవత్సరాలుగా అనేక భూ పోరాటాలు, కూలి పోరాటాలు, అనేక ఉద్యమాలు నిర్మించి ప్రజలను ఏకతాటిపై తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధికర మార్గంలో నడిపించుకున్న చరిత్ర సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి ఉందని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో పోడు పోరాటాలు నిర్వహించి పోడు భూములను ప్రజలకు పంచిన చరిత్ర కేవలం సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీకే ఉందని, ఎక్కడో మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న గుండాల మండల గ్రామాలను ప్రజల సహకారంతో రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు వచ్చే విధంగా విశేషమైన కృషి జరిగిందని, ఆ ప్రజా చైతన్యమే పంచాయతీ ఎన్నికలలో సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలే నెరవేర్చలేక ప్రజల ముందు దోషిగా నిలబడాల్సి వచ్చిందని, గ్రామపంచాయతీ స్థాయిలో అనేక దొంగ హామీలు ఇచ్చి ప్రజల మనసు గెలుచుకోవాలి అనుకోవడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. ఇప్పటివరకు ప్రజా సమస్యల లో పాలు పంచుకోలేని వారు, ప్రజల అభివృద్ధిని అడ్డుకున్న వారు ఇప్పుడు అధికారం కోసం ప్రజలకు ఏదో చేస్తామంటూ ఉచిత హామీలు ఇవ్వడాన్ని ప్రజలు స్వాగతించరన్నారు. ఏజెన్సీలో సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమాలు పోడు పోరాటాల ద్వారా పోడు భూములకు పట్టాలు సాధించుకున్నామన్నారు. పత్తి పంటకు గ్రామ ప్రజల ఉమ్మడి కృషితో గిట్టుబాటు ధర సాధించుకున్న చరిత్ర ఉందన్నారు. ఇలా ఉద్యమాల ద్వారా అనేక విజయాలు కూడా సాధించామన్నారు. గ్రామపంచాయతీ ప్రజలందరూ కూడా క్షేత్రస్థాయిలో ప్రజల కోసం నిలబడే నికార్సైన సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ సర్పంచి అభ్యర్థి ఈసం శంకరన్న, వార్డు మెంబర్లను గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

# బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరికలు

### బీఆర్ ఎస్ లో చేరిన భూక్యా దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్ రావు

### గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర





**టేకులపల్లి,సూర్య(మేజర్‌న్యూస్) –** తన 40 సంవత్సరాల పార్టీని కాంగ్రెస్ పార్టీని కాదనుకొని అక్కడ జరిగే అక్రమాలను, దౌర్జన్యాలను ఎదిరించి ఆ పార్టీ పరిస్థితి బాలేదని తెలుసుకొని కచ్చితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణలో అభివృద్ధి చేసినటువంటి కేసీఆర్ ని దృష్టిలో పెట్టుకొని కేటీఆర్ ఆదేశాలతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భూక్యా దళ్ సింగ్ నాయక్, బేతంపూడి పీఏసిఎస్ అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు లను బీఆర్ ఎస్ లోకి ఆహ్వానిస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. టేకులపల్లి మండలం దాసుతండ గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ గృహంలో ఆదివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కొత్తగా పార్టీలో జాయిన్ అయినా నాయకులతో కలిసి 17 న జరిగే ఎన్నికల కోసం రెండు మండలాల్లో తిరిగి అత్యధిక సీట్లు గెలిపించాలని కోరారు. కార్యకర్తలు కూడా ఉత్సాహంగా ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లో కూడా ఖచ్చితంగా ఇల్లందు నియోజకవర్గంలో రాబోయే ఎలక్షన్లలో అత్యధిక సీట్లు తెచ్చుకుంటామన్నారు. రాబోయే ఎంపీటీసీలు, జడ్పీటీసీలు కాకుండా అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా కచ్చితంగా గులాబీ జెండా ఎగురుతుందని తెలిపారు. అందరు సంసిద్ధంగా ఉండాలి పోరాటం కొత్త కాదని టిఆర్ఎస్ పార్టీకి గెలుపోటములు కొత్త కాదన్నారు. దాదాపు ఎన్నో ఎలక్షన్లు ఎదుర్కొన్నటువంటి పార్టీ టిఆర్ఎస్ పార్టీ ఎన్నో పదవులు కూడా త్యాగం చేసినటువంటి పార్టీ కేసీఆర్ ఎన్నో పదవులు త్యాగం చేసి కొట్లాడు తెచ్చుకున్నటువంటి తెలంగాణని మంచిగా బంగారు తెలంగాణగా చేసుకొని దాదాపు 50 ఏళ్లు నుంచి చూసాము స్వాతంత్రం వచ్చిన తర్వాత 65 ఏళ్ల పాలన కూడా చూసామన్నారు. కేసీఆర్ చేసిన పదేళ్ల పాలన కూడా చూశాం 65 ఏళ్లలో చేయని అభివృద్ధి మొత్తం కేవలం 10 ఏళ్లలో చేసిన ఘనత ఉందన్నారు. ఈ ఐదు సంవత్సరాల్లో హరిప్రియ ఉన్నటువంటి 2018 నుంచి 23 వరకు అసెంబ్లీలో కోట్ల రూపాయల నిధులు తెచ్చి ఇల్లందు నియోజకవర్గం అభివృద్ధి చేస్తే, ఇప్పుడున్న ఎమ్మెల్యే టైం పాస్ చేయడం వాళ్ళ తమ్ములతోని కూర్చొని వాళ్ళ తమ్ములను పెట్టి బెదిరించడం దౌర్జన్యం చేయడం తప్ప అభివృద్ధికి అస్సలు చాన్సే ఇవ్వడంలేదన్నారు. కేవలం దౌర్జన్యాన్ని నమ్ముకొని పోలీసులను నమ్ముకుని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఇక్కడ పోలీసులు అవసరమా రాజకీయాల్లో ఉన్న వాళ్ళకి ఒక ఎమ్మెల్యే గాని వాళ్ళ కుటుంబ సభ్యులు ఒక అయ్యప్ప మాల ధరించిన వ్యక్తి నామినేషన్ దగ్గర ఎలక్షన్ జరుగుతుంటే కూడా కొట్టడం జరిగిందని, పై అధికారులతో మాట్లాడడం జరిగిందని, వెంటనే ఎస్పీ దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. లక్కినేని సురేందర్ రావు మీద ఆరోజు ఏమి జరిగిందో అందరికి తెలుసన్నారు. పోలీసులు ఖాకీ డ్రెస్సులు తీసేసి కాంగ్రెస్ డ్రెస్ వేసుకొని డ్యూటీలు చేస్తున్నట్టు కనబడుతున్నారన్నారు. ఎందుకంటే వార్డ్ మెంబర్లను విత్ డ్రా చేయించడం, బెదిరించడం, సర్పంచ్లను బెదిరించడం గెలవాలి కచ్చితంగా కాంగ్రెస్ అని చెప్పేసి బీఆర్ఎస్ కార్యకర్తలని, నాయకులు బెదిరించి కేసులు పెడతామని చెప్పి బెదిరించడం ఇవన్నీ చేస్తున్నారని ఆరోపించారు. ఇది కరెక్ట్ కాదు తెలంగాణ రాష్ట్ర మొత్తం కూడా కాంగ్రెస్ సంస్కృతి ఇదేవిధంగా నడుస్తుందని, ఈ అదిరింపులు, బెదిరింపులతోని ఎంత కాలం నడవదన్నారు. బీఆర్ ఎస్ నాయకులు చాలా స్థిరంగా గట్టి నమ్మకంతో కేసీఆర్ ని ఎట్టి పరిస్థితుల్లో మూడోసారి సీఎంగా తెచ్చుకోవాలన్నా సంకల్పంతో ఉన్నారన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు, ఎవరి సొత్తు కాదన్నారు. ఇంకొక ఆరు నెలల్లో మీ పరిస్థితులు కూడా అర్థమైతే రాష్ట్రం ఎటువైపు ప్రయాణిస్తుందని తెలుస్తుందన్నారు. న్యాయంగా ఉండాలి, సమానంగా డ్యూటీ చేయాలని సమానత్వం చూపెట్టాలి తప్ప పార్శాల్టి చూపించాలన్నారు. అధికారంలో ఉన్నామని, ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులు వారి పార్టీ కార్యకర్తలు మీరు ఉన్నారన్న ధైర్యంతోనే కొట్టాడన్నారు. మీరిచ్చిన హామీలు కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం బీసీలకు హామీ ఇచ్చే అధికారంలోకి వచ్చినటువంటి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను పూర్తిగా అన్యాయం అన్నారు. 17 న జరిగే ఎన్నికల్లో గెలిచే సర్పంచులను, పార్టీలో చేరిన వారిని కెసిఆర్ వద్దకు తీసుకెళ్లి సత్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం దాసుతండ, టేకులపల్లి పంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దిండిగల రాజేందర్, బొమ్మెర్ల వరప్రసాద్, బానోత్ హరిసింగ్, బానోత్ రామ, జాలాది అప్పారావు, బానోత్ కిషన్, ఆమెడ రేణుక, బానోత్ రవి, బానోత్ కృష్ణ, పూజారి వెంకట్, భూక్యా లాలూ నాయక్, సిలివేరు సత్యనారాయణ, రంగనాథ్, పూనెం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి ఎస్ సర్పంచ్‌గా సిపిఐ అభ్యర్థి భూక్యా మంజుల విజయం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** పాల్వంచ మండలాపరిధిలోని లక్ష్మీదేవిపల్లి ఎస్ గ్రామపంచాయితిలో జరిగిన 2వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి భూక్యా మంజుల సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు.

## దంతెల బోరు ఎస్‌సి కాలనీ సర్పంచ్‌గా ఎస్ వెంకటరమణ విజయం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ మండలాపరిధిలోని దంతెలబోరు ఎస్‌సి కాలనీ గ్రామపంచాయితిలో జరిగిన 2వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి ఎస్ వెంకటరమణ సర్పంచ్ గా ఘన విజయం సాధించారు.

## నాగారం కాలనీ సర్పంచ్‌గా తేజావత్ వినోద్ కుమార్ విజయం




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ మండలాపరిధిలోని నాగారం కాలనీ గ్రామపంచాయితిలో జరిగిన 2వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి తేజావత్ వినోద్ కుమార్ సర్పంచ్ గా ఘన విజయం సాధించారు.

## రేగులగూడెం సర్పంచ్‌గా కుర్సం రాములు విజయం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** పాల్వంచ మండలాపరిధిలోని రేగులగూడెం గ్రామపంచాయితిలో జరిగిన 2వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి కుర్సం రాములు సర్పంచ్ గా ఘన విజయం సాధించారు.

# బానోత్ బుల్లి ఎన్నికల ప్రచారంలొ పాల్గొన్న మాజీ ఎంపీటీసీ సతీష్





### సర్పంచ్‌గా బానోత్ బుల్లికి అవకాశం ఇవ్వాలని ప్రజలకు మనవి

### కాకర్ల ఎంపీటీసీ గా గ్రామాన్ని అభివృద్ధి పరిచానని పేర్కొన్న సతీష్

### ప్రాథమిక పాఠశాల నుంచి పంచాయతీ కార్యాలయం వరకు డ్రైనేజీ ఏర్పాటుకు హామీ

### దుబ్బతండా ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరిస్తా

### ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి బుల్లి ని గెలిపించాలని ప్రజలకు మనవి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని కాకర్ల గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బానోతు బుల్లి ప్రచారం నిర్వహించారు. ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బుల్లి అన్నారు. ఆమె ఎన్నికల ప్రచారంలో కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కాకర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న బానోతు బుల్లి ని భారీ ఆదిక్యంతో గెలిపించాలని ప్రజలను కోరారు. తాను కాకర్ల ఎంపీటీసీగా అనేక అభివృద్ధి పనులను పూర్తి చేసానని సతీష్ తెలిపారు. 2019 సర్పంచ్ ఎన్నికల్లో తాను సూచించిన అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించారని, తద్వారా సర్పంచ్ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. కాకర్ల పాలగుట్ట సంతాన వేణుగోపాల స్వామి ఆలయం వద్దకు ప్రజలు, వాహనాలు వెళ్లేందుకు సీసీ రోడ్డును నిర్మించడం జరిగిందని, ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్లు,సైడ్ డ్రైనేజీలు నిర్మించి గ్రామాన్ని అభివృద్ధి పరచడం జరిగిందని సతీష్ పేర్కొన్నారు.గ్రామంలో ఇంకా అభివృద్ధి పనులు జరగాల్సి ఉందని సర్పంచ్ గా బానోతు బుల్లిని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కాకర్ల సర్పంచ్ గా బుల్లిని గెలిపిస్తే గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నుండి పంచాయతీ కార్యాలయం వరకు రెండు వైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. కాకర్ల గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ తండా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. కాకర్ల గ్రామంలో వైకుంతధామం నిర్మాణం అనువైన స్థలంలో నిర్మిస్తామని అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ [illegible] గ్రామపంచాయతీ పరిధిలో అంతర్గత వీధులకు సిసి రోడ్లను ఏర్పాటు చేస్తామని,



గ్రామంలో నూతన విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బానోతు బుల్లి ఫుట్ బాల్ గుర్తుపై ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ ఆధిక్యంతో గెలిపించాలని కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ మనవి చేసారు.

# సర్పంచ్ లను అభినందించిన కురుమ సంఘం నాయకులు

-కురుమలు ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించవచ్చు..మల్లేశం

-విద్యాతో మాత్రమే సామాజిక అభివృద్ధి...నర్రి మారయ్యా

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

మండల పరిధి లోని చిన్నగోపతి,కొణిజర్ల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసి గెలిచిన అభ్యర్థులను ఖమ్మం జిల్లా కురుమ సంఘం నాయకులు అభినందించారు.చిన్నగోపతి గ్రామంలో సవల్ల నాగేశ్వరరావు,కొణిజర్ల గ్రామంలోగూదే పుష్పవతి నూతన సర్పంచులు గా ఎన్నుకున్న సందర్భంగా ఆదివారం కురుమ సంఘం జిల్లా నాయకులు వారిని అభినందించారు.ఈసందర్భంగా కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నం మల్లేశం కురుమ,మాయరా గంగయ్య మాట్లాడుతూ..సామాజిక రాజకీయ ,ఆర్థిక రంగాలలో కురుమ సంఘం కుటుంబాలు వెనకబడ్డారని ఇప్పుడిప్పుడే కొంతమేరకు రాజకీయ చైతన్య వచ్చిందని అందరి సహకారంతో గెలిచిన అభ్యర్థులను ఉద్దేశించి ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజాప్రతినిధులుగా ఒక్కసారే అవకాశం రాదని క్రమేపి గ్రామంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తు, అందరినీ కలుపు పోతూన్నవారిని ప్రజల ఆదరిస్తారని వారు సూచించారు.ఓట్లు సమయంలో మాత్రమే పార్టీ విభేదాలు ఆలోచనతో ఎవరికి వారే గెలవాలని ప్రచారం చేస్తారు అంతే తప్ప గెలిచిన తర్వాత గ్రామస్తులంతా తనవాల్లుగా భావిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు.వెనుకబడిన కులాల జాబితాలో ఉన్న మన కురుమ జాతి ఉన్నతమైన స్థాయికి ఎదగాలంటే అది కేవలం విద్యతో మాత్రమే ఉంటుందని, పిల్లలను బాగా చదివించాలని,విద్యార్థుల బౌష్యత్ కొరకు రాష్ట్ర సంఘం అనేక కార్యక్రమాలు చేస్తున్నారని,మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం చేస్తూ అభినందిస్తున్నారని కురుమ సంఘం విద్య కమిటీ జిల్లా చైర్మన్ నర్రి మారయ్య తెలిపారు.మెడిసిన్,సివిల్స్ చదువుకునే పేద విద్యార్థుల చదువు కోసం లక్షల రూపాయలు అందించి ప్రోత్సహిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం గెలిచిన సర్పంచులను, వార్డు మెంబర్లను శాలువుల కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గొర్రెల మేకల కాపర్ల సహకార సంఘం మాజీ కార్యదర్శి గూదే భద్రయ్య,కురుమ సంఘం జిల్లా ప్రధాన పగడాల మధు, మాజీ సర్పంచ్ సవల ముత్తయ్య, గూదే ఉపేందర్,వార్డు మెంబర్లు బండారు వీరభద్రం బండారు వెంకన్న, చింతల నరసింహ,సామాజిక సేవాకర్త పగడాల నగేష్,బండారుకృష్ణ, ఆదినారాయణ,మాజీ ఉపసర్పంచ్ బండారు మల్లయ్య, సవల లాలయ్య,ఆలూరి హనమయ్య, వీరాంజనేయులు, శ్రీనివాసరావు,దేవర వెంకన్న,చిన్నవెంకటి, బసవయ్య,ముత్తయ్య, బండారు లాలయ్య తదితరులు గెలిచిన అభ్యర్థులను సన్మానించారు.





# ఐక్యమత్యంతో పని చేస్తే విజయం మనదే

-ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, డిసెంబర్ 14 (సూర్య న్యూస్) :

ఐక్యమత్యంతో పని చేస్తే విజయం మనదేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల పరిధిలో పెద్ద కోరుకొండి, వెన్నవల్లి పలు గ్రామాలలో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచి అభ్యర్థులను, ఆయా గ్రామాల వార్డు సభ్యులను వారికి కేటాయించిన గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారములో పాల్గొని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందించిందని తెలిపారు. ఈనాడు మాకు ఓటేస్తేనే సంక్షేమ పథకాలు వస్తాయని అధికార పార్టీ బెదిరింపులకు పాల్పడుతుందని సండ్ర విమర్శించారు. అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతూ స్థాయిని మరచి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని అన్నారు. గతంలో ఎప్పుడు ఏనాడు బెదిరింపు రాజకీయాలకు పాల్పడలేదని కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఆడబిడ్డలకు సారె ఇచ్చి కళ్యాణ లక్ష్మీ పథకాన్ని అందించామని పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. ఈనాడు తులం బంగారం ఇస్తారని వాగ్దానం చేసిన ప్రభుత్వం తులం బంగారం ఏమైందో చెప్పాలని ఆయన విమర్శించారు. పింఛన్లు పెంచిస్తామని చెప్పిన వాగ్దానం ఏమైపోయిందో అర్థం కావట్లేదని ప్రజలు అయోమయ పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఈ విషయాలు గమనంలోకి తీసుకొని ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, మచ్చ హనుమంతరావు, నున్న నాగార్జున, మాజీ ఎంపీటీసీ కే చిట్టిబాబు, జే వెంకటేశ్వరావు, మచ్చ రామారావు, మాజీ ఉపసర్పంచ్ ఖమ్మంపాటి చెన్నయ్య, మాజీ ఎంపిటిసి ఉప్పు సుబ్బారావు , మత్తి సత్యం, ఖమ్మంపాటి సుందర్రావు, మేడి సీతయ్య, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, ఇనుపనూరి మోహన్ రావు, వేల్పుల దేవదానం, బొల్లిపోగు వెంకటి పలువురు పాల్గొన్నారు.





# గ్రామాల్లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యటించారు

ఖమ్మం (సూర్య బ్యూరో):

సమస్యాత్మక గ్రామలైన ఖమ్మం రూరల్ మండ లం మంగళగుడెం, కూసుమంచి మండలం చేగోమ్మ గ్రామాల్లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడారు. స్థానికంగా ఉండే గ్రామస్తులు చిన్న చిన్న విషయాలలో గొడవలకు పోకుండా సమన్వయం పాటించాలని సూచించారు.





# సాత్వికను ఆశీర్వదించిన గోపాల్ రావు,పగడాల మధు



వైరా సూర్య (మేజర్ న్యూస్)

అష్ణగుర్తి గ్రామంలో యలబాక సాత్విక(లిడియ) జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కాకురానికి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి యామాల గోపాల్ రావు,పగడాల మధు, మాజీ ప్రజాప్రతినిధి అంగరక ఆదినారాయణ జన్మదిన వేడుక కార్యక్రమానికి హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించారు. సాత్విక కు ఇటీవలనే వివాహం జరిగిన 20 రోజుల వ్యవధిలోనే పుట్టినరోజు కావడంతో గ్రామంలో ఉన్న పెద్దలు హాజరై సాత్విక,నవీన్ నవ దంపతులను ఆశీర్వదించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.నవదంపతులు చల్లగా సుఖ సంతోషాలతో జీవించాలని పిల్లా పాపలను అష్టైశ్వర్యాలు కలగచుపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యలబాక సీతారామ చారి, మాజీ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు బాలాజీ,రేమల్లె ,నారాయణ,కొండ వెంకటేశ్వరావు,కందుల ఓ%శీ%కార్, పోలోజు పూర్ణచారి,బాణాల గోవర్ధన చారి

# ఖమ్మంలో గాయత్రి జ్ఞాన యజ్ఞం

సూర్య ప్రతినిధి, ఖమ్మం

ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో అత్యంత ఘనంగా అఖండ జ్యోతి మాతాజీ జన్మ శతాబ్ది సందర్భంగా నిర్వహించిన 108 కుండముల గాయత్రీ జ్ఞాన మహా యజ్ఞం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ మహాయజ్ఞంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గమ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.గాయత్రీ మాత అనుగ్రహంతో మన సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, నైతిక విలువలు, సద్గుణాలు మరింతగా పెరగాలని ఆకాంక్షించారు. మాతాజీ జన్మ శతాబ్ది సందర్భంగా ఇలాంటి మహాయజ్ఞాలు ప్రజల్లో ధర్మబోధన, సద్బుద్ధి మరియు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.పూజా కార్యక్రమం అనంతరం యజ్ఞ వేదిక వద్ద మంత్రి ని వేద పండితులను అభినందించి, యజ్ఞ నిర్వహణలో పాల్గొన్న నిర్వాహక కమిటీ సభ్యులను శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, సత్సంగ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని అఖండ జ్యోతి ముందు దీపారాధన చేశారు.





# ముదిగొండ మండలంలో గెలిచిన సర్పంచ్ ల వివరాలు














## పంచాయతీ పోరులో 25 పంచాయతీలకు

1. పంద్రేగుపల్లి, పాము స్వర్ణలత (బిఆర్ఎస్)
2. మల్లారం, కోలేటి పావని (కాంగ్రెస్)
3. గోకినేపల్లి, పెరుమళ్ళ శ్రీనివాసరావు (కాంగ్రెస్)
4. ఖానాపురంలో పోకల లక్ష్మీ (కాంగ్రెస్ )
5. యడవల్లి, ఎరకల భారతమ్మ (కాంగ్రెస్)
6. మేడేపల్లి, చెరుకుపల్లి జగన్నాధం కాంగ్రెస్ (రెబల్స్)
7. వెంకటాపురం కందుల బాలచందర్(కాంగ్రెస్)
8. మాదాపురం ఉప్పునూరి నాగమణి (కాంగ్రెస్)
9. వల్లాపురం బాజా కవిత ( సిపిఎం )
10. కట్టకూరు తోట వెంకటేశ్వర్లు ( కాంగ్రెస్ )
11. వల్లభి బిచ్చల బిక్షం కాంగ్రెస్ (కాంగ్రెస్ ఏకగ్రీవం)
12. మల్లన్నపాలెంలో కోలేటి వెంకటేశ్వర్లు (సిపిఎం)
13. వల్లాపురం బాజా కవిత (బిఆర్ఎస్)
14. ముదిగొండ కట్టకూరు ఉపేందర్ (సిపిఎం )
15. చిరుమర్రి సామినేని రామారావు (సిపిఎం)
16. అమ్మపేట మేకపోతుల భద్రమ్మ (సిపిఎం)
17. పమ్మి వడ్డే మాధవరావు (కాంగ్రెస్)
18. ఎడవల్లి లక్ష్మీపురం చెరుకుపల్లి స్వాతి (సిపిఎం)
19. సువర్ణపురం పసుపులేటి నాసరయ్య (కాంగ్రెస్)
20. మాదాపురం ఉప్పునూరి నాగమణి (కాంగ్రెస్)
21. న్యూ లక్ష్మీపురం సలీ మున్నీసాబేగం(బిఆర్ఎస్)
22. గంధసిరి మల్లెల రామారావు ( కాంగ్రెస్)
23. పెద్దమండవ లంకెల కోటిరెడ్డి (కాంగ్రెస్)
24. బాణాపురం బానోత్ సంధ్య నాయక్ ( కాంగ్రెస్)
25. కమలాపురం పందిరి అంజయ్య ( కాంగ్రెస్)












## బండారు బస్వయ కుటుంబాన్ని ఓదార్చిన కుల పెద్దలు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



కొనిజర్ల మండలం కేంద్రంలోని అనారోగ్యంతో మృతి చెందిన బండారు బసవయ్య కుటుంబాన్ని కురుమ సంఘం జిల్లా నాయకులు మృతుని కుటుంబాన్ని ఓదార్చారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు చిన్నం మల్లేశం,కులపెద్దలు ఆదివారం గ్రామానికి చేరుకొని మృతుడు బసవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని, మృతుని కుమారుడు పైచదువుల కొరకు తమ వంతు ప్రోత్సహిస్తూ రాష్ట్ర కురుమ సంఘం అందించే సంక్షేమ కార్యక్రమాలకు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో సంఘం జిల్లా సలహాదారులు మాయర గంగయ్య,విద్యా కమిటీ చైర్మన్ మారయ్య,గొర్రె కాపర్ల సహకార సంఘం మాజీ కార్యదర్శి గూదే భద్రయ్య, పగడాల మధు, చింతల నరసింహ, దేవర వెంకన్న, బండారు లాలయ్య పాల్గొన్నారు.

## అన్నం ఫౌండేషన్ ఆశ్రీతులకు దుప్పట్ల బహూకరణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరంలో అన్నం శ్రీనివాసరావు నిర్వహిస్తున్న అన్నం ఫౌండేషన్ రెస్క్యూ హోమ్ లో ఆశ్రయం పొందుతున్న అరవై మంది అనాధ మహిళలకు, మధిర వాస్తవ్యులు పుల్లఖండం సత్యనారాయణ మూర్తి, కల్పన "పుల్లఖండం వెంకట పురుషోత్తం, అనసూయ మెమోరియల్ ట్రస్ట్" తరపున 14,000 రూపాయల విలువగల అరవై దుప్పట్లు బహూకరించినారు. ఈ కార్యక్రమంనకు మాధవరపు నాగేశ్వరరావు, చందా సీతారాములు, గూడూరు కోటిరెడ్డి, కొండూరు శివ, సుధాకర్, శ్రీహరి, సత్యనారాయణ రెడ్డి, కోటిరెడ్డి హాజరైన్నారు.

# 29 పంచాయతీలకు ఎన్నికల నిర్వహణ

## -మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలంలో ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.మొత్తం 29 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. ఆరెగూడెం గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. వరి గడ్డి వాములను దగ్ధం చేసుకున్నారు. ఆదినారాయణ అనే వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. నేలకొండపల్లి,మోటాపురం, ముజ్జుగూడెం తదితర గ్రామాలలో స్వల్ప ఘర్షణలు మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. పోలింగ్ కోసం ఓటర్లను పోటీ లు పడి పోలింగ్ కేంద్రాలకు తరలించారు. పోలింగ్ కేంద్రాలను డీసీపీ బీ.రామానుజం సందర్శి ంచారు. ఎలాంటి గొడవలు జరగకు ండా తగిన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. మంగా పురంతండా, కోనాయిగూడెం తదితర కేంద్రాలలో సమ యమైన తరువాత ఓటర్లు కేంద్రం కు రావటంతో అధికారులు అనుమతిం చలేదు.దీంతో నిరాశగా వెనుతిరిగారు. పలు పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులలో అధికారులే కేంద్రం వద్దకు తీసుకెళ్లారు. మండలంలోని 91.1% శాతం పోలేయ్యాయి. పురుషులు 20,677,స్త్రీలు 22,480,మొత్తం 43,858 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. సుల్తేపల్లి లో 96.01% శాతం తిరుమాగారంలో 85.23% శాతం పోలింగ్ జరిగింది.



# రఘునాద గూడెంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం



కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 14 :

మండల పరిధి రఘునాథ గూడెం గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిమిత్తం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు అనంతరం సెంటర్ మాట్లాడుతూ ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాత కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ మహిళా అభ్యర్థిని కుక్క వరలక్ష్మి ఉంగరం గుర్తు ఈ ఉంగరం గుర్తు పై గ్రామంలో ప్రతి ఒక్కరు వారి వారి అమూల్యమైన ఓటును వేసి వరలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు సండ్ర పిలుపునిచ్చారు అంతే కాకుండా అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్ని విఫలమయ్యాయని ప్రతి ఓటరు కూడా కాంగ్రెస్ పార్టీ గురించి తెలుసుకున్నారని కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని తండ్రి విమర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ కుక్క అంజనాజు బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ బీఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు కావట్ నరసయ్య మాజీ ఉపసర్పంచ్ చల్లగుండ్ల వెంకటేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండి రామారావు జానపద రామారావు టిడిపి నాయకులు పనుగుమటి శ్రీనివాసరావు మరీదు లాలు వంగల నరసింహారావు పాత కాంగ్రెస్ పార్టీ నాయకులు టిడిపి నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

పోస్టల్ బ్యాలెట్ విని యోగానికి కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఈనెల 17వ తేదీ మూడో విడతలో జరిగే రెండవ సాధారణ ఎన్నికల గ్రామ పంచా యతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కొనుటకు సోమవారం 15 తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పెనుబల్లి మండల వనరుల కేంద్రం లో (భవిత కేంద్రం) ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్( పోలింగ్ కేంద్రం) ఏర్పాటు చేయడం జరిగిందని ఎండిఓ అన్నపూర్ణ తెలియజేశారు.

# ఎక్సలెన్స్ పురస్కారం అందుకున్న షైన్ హైస్కూల్



బోనకల్, డిసెంబర్ 14 సూర్య (మేజర్ న్యూస్):

స్థానిక షైన్ ప్రైవేట్ పాఠశాల 'స్కూల్ ఎక్సలెన్స్' పురస్కారం అందుకుంది. హైదరాబాద్ లో శనివారం బ్రెయిన్ ఫీడ్ సంస్థ నిర్వహించిన ఆరవ జాతీయ ఎడ్యుకేషన్ మరియు ట్రెనింగ్ రిసోర్సెస్ టెక్ ఎక్స్పో 2025 పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్వర్ పాషా, ప్రిన్సిపల్ శ్వేత ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత, విద్యా వనరుల కల్పనకు గాను ఈ పురస్కారం లభించినట్లు తెలిపారు. ఇది తమపై మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈ పురస్కారం అందుకున్నందుకుగాను పాఠశాల డైరెక్టర్ లాల్ మహమ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

# గువ్వల గూడెం సర్పంచ్‌గా రావెళ్ళ జ్యోతి



సూర్య ప్రతినిధి ఖమ్మం

జిల్లాలో ఆదివారం జరిగిన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. నేలకొండపల్లి మండలం గువ్వలగూడం సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రావెళ్ల జ్యోతి ఘన విజయం సాధించారు. ఆమె తన సమీప ప్రత్యర్థి తెలుగుదేశం బలపరిచిన కోలేటి స్వరూప పై 1042 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల బరిలో నిలిచిన దగ్గరనుంచి ప్రచారంలో దూసుకుపోయి, ప్రజలందరినీ కలుపుకొని వారి ఆదరణ పొంది, అభిమానంతో భారీ విజయాన్ని జ్యోతి సొంతం చేసుకున్నారు. 10 వార్డుల్లో గతంలోనే తొమ్మిది వార్డులు ఏకగ్రీవం కాగా, ఎన్నికలు జరిగిన నాలుగో వార్డ్ లో మారెళ్ళ ఉమా ఘన విజయం సాధించారు. ఇంతటి భారీ విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు నూతన సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనకు భారీ విజయం అందించినందుకు ఐదేళ్లు గ్రామాభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంకు తేకులపల్లి కర్షక సేవా సంఘం డైరెక్టర్ రావెళ్ళ కిషన్ మాజీ సర్పంచ్ లిక్కి వీరబాబు, ఉపసర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సిరి వివాహానికి హాజరైన మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య



కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 14 :

మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం లో గ్రామ పంచాయతీ ఎన్నికల గురించి గ్రామంలో ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో ప్రతీ ఒక్కరూ సినికునిలా పని చేసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం కోసం పని చేయాలని అన్నారు అందులో భాగంగా గ్రామానికి చెందిన వినుకొండ రాంబాబు విజయకుమారీల రెండవ కుమార్తె వినుకొండ సిరి వివాహానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై పెళ్లి కుమార్తె ను ఆశీర్వదించారు ఆయన వెంట మాజీ జడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్ పోచవరం సొసైటీ అధ్యక్షులు నర్వనేని పెద్ద అంజయ్య బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధీనగర్‌ను అభివృద్ధి పథంలో ముందు వరుసలో నిలుపుతా




**గ్రామాన్ని సమస్యరహితంగా ఉంచడమే లక్ష్యం**

**సర్పంచ్ అభ్యర్థి బానోత్ మంగులాల్**

**సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి ఇచ్చినమాట నిలబెట్టుకుంటా**

**బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు మనవి**

జూలూరుపాడు,సూర్య(మేజర్‌న్యూస్)-మండలంలోని గాంధీనగర్ గ్రామ పంచాయతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి బానోత్ మంగులాల్ (ఎల్ఐసి) ఆదివారం గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రచార కార్యక్రమంలో తన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.గాంధీ నగర్ పంచాయతీ పరిధిలోని గంగారం తండా, రామకృష్ణ పురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం సందర్భంగా మంగులాల్ నాయక్ మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ఎన్నికల పోటీలో నిలిచానని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.గాంధీనగర్ గ్రామ రహదారికి డ్రైనేజ్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, రహదారి కి ఇరువైపుల సైడ్ డ్రైనేజ్ నిర్మాణానికి కృషి చేస్తానని మంగులాల్ హామీ ఇచ్చారు. రైతులు పొలాలకు వెళ్లే దారులను అభివృద్ధి,గ్రామాల్లో కొత్త కరెంట్ స్తంభాల ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామ వీధులకు సీసీ రోడ్లు,తాగునీటి ఇబ్బందులను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వృద్ధులు,ఒంటరి మహిళలకు పెన్షన్లు,వికలాంగులకు సదరన్ ద్వారా సర్టిఫికెట్ ఇప్పించి వారికి ఫించన్ అందే విధంగా పాటుపడతానని మంగులాల్ అన్నారు.వీధి దీపాలు,ప్రతి రోజు తాగునీరు సరఫరా జరిగేలా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో గాంధీనగర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా నిలుపుతానని మంగులాల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో సర్పంచ్ ఎన్నికల పోటీలో నిలిచిన తన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించాలని బానోత్ మంగులాల్ ప్రజలను అభ్యర్థించారు.

# రెండో విడతలో పుంజుకున్న విపక్షాలు

**ఖమ్మం సూర్య ప్రతినిధి డిసెంబర్ 14 :**

మొదటి విడత లో వెనుకబడ్డ విపక్షాలు రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో పుంజుకున్నాయి. ఖమ్మం జిల్లాలో మొదట ముదిగొండ మండలంలో ప్రస్తుతానికి అందిన సమాచారం మేరకు కాంగ్రెస్ పార్టీ 12 పంచాయతీ లు విజయం సాధించగా , సిపిఎం 6 పంచాయతీలను కైవసం చేసుకోగా బీఆర్ఎస్ ఒక స్థానంలో గెలుచుకుంది. నేలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ 3 పంచాయతీ లువిజయం సాధించగా, బి ఆర్ ఎస్ 3 , సిపిఎం 3 పంచాయతీలను కైవసం చేసుకోగా టిడిపి 1 పంచాయితీని గెలుచుకుంది. తిరుమలాయపాలెం మండలంలో అందిన సమాచారం మేరకు బి ఆర్ ఎస్ రెండు పంచాయతీలను గెలుచుకుంది. ఖమ్మం రూరల్ మండలంలో అంజన్న సమాచారం వరకు ఒక పంచాయతీని సిపిఎం మరో పంచాయతీని బీఆర్ఎస్ తమ వ శం చేసుకున్నాయి. ఇంకా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది . వివరాలు రావాల్సి ఉన్నాయి.

# ఏరియా ఆసుపత్రిలో భద్రతా వారోత్సవాలు

**పని ప్రదేశాల్లో భద్రతా నియమాలు పాటించాలి**

**ఏరియా జి ఎం రాంచందర్**





మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) - మణుగూరు పరిధిలోని ఏరియా హాస్పిటల్ నందు 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాల సందర్భంగా ఒక భవ్యమైన, ప్రేరణాత్మక కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగుల్లో భద్రతా అవగాహన, ఆరోగ్య అప్రమత్తత మరియు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ... భద్రత అనేది కేవలం నిబంధన మాత్రమే కాకుండా జీవన విధానంగా మారాలని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి పని ప్రదేశంలో భద్రతా నియమాలను కఠినంగా పాటించడంతో పాటు, హెల్మెట్ తదితర భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన ఉద్యోగులే సంస్థకు అతిపెద్ద బలమని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మణుగూరు ఏరియా సింగరేణి కళాకారులు ప్రదర్శించిన "మానవ సేవే మాధవ సేవ" అనే సందేశాత్మక నాటిక హాజరైన వారిని ఆలోచింపజేసింది. ఈ నాటిక ద్వారా ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యం, హెల్మెట్ వినియోగం అవసరం, రక్తదానం %-% ప్రాణదానం, అలాగే ఆరోగ్యం మరియు భద్రత పట్ల అవగాహన వంటి అంశాలను అత్యంత ప్రభావవంతంగా ప్రదర్శించారు.కార్యక్రమం అనంతరం తనిఖీ బృందం ద్వారా ఏరియా హాస్పిటల్‌ను సమగ్రంగా తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, శుభ్రతా నిర్వహణ మరియు భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.కార్యక్రమంలో డా. పి. శేషగిరి రావు,ఎస్.ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి,డి. వెంకట రామారావు,ఈ. శ్రీనివాస్, ఐఎటియూసీ నాయకులు మేకల వి. మదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల పని ఒత్తిడిని జయించొచ్చు



**స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లో జి ఎం రాంచందర్**

మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి స్టేడియంలో ఆదివారం ఆటవిడుపు కోసం జరిగిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ లో మణుగూరు సింగరేణి అధికారులు ఉత్సాహంగా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు.జరిగిన రెండు మ్యాచ్ లలో జి ఎం ఎలెవన్,పి కె ఓ సి ఎలెవన్ జట్టులు చెరో మ్యాచ్ గెలిచి సంయుక్త విజేతలుగా నిలిచారు.జి ఎం ఎలెవన్ జట్టుకు ఏరియా జి ఎం దుర్గం రామచందర్ కెప్టెన్ గా వ్యవహరించారు.మరియు పి కె ఓ సి జట్టుకు ఏజీఎం/ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ కెప్టెన్ గా వ్యవహరించారు. ముందుగా జరిగిన మ్యాచ్ లో పి కె ఓసీటీం ఐదు వికెట్ల తేడాతో జి ఎం టీం పై విజయం సాధించింది. జి ఎం జట్టులో దుర్గం రామచందర్, డీజీఎం పర్సనల్ సలగల రమేశ్ లతో పాటు ఇతర అధికారులు ఉన్నారు. ముగింపు కార్యక్రమంలో మణుగూరు జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ స్నేహపూర్వకంగా జరిగిన ఈ క్రికెట్ మ్యాచ్ లో మణుగూరు అధికారులందరూ ఉత్సాహంగా, ఆనందంగా, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ పాల్గొనడం మరియు రోజువారి పనిలో ఆటవిడుపుగా కాసేపు అందరూ ఈ రోజు క్రికెట్ ఆటలో పాల్గొనడం మరియు మరలా రేపటినుండి తమ విధులలో ఉత్సాహంగా రిఫ్రెష్ అయ్యి తమ విధులకు పునరంకితం అవ్వాలని కోరారు. కార్యక్రమంలో సాయిల సురేష్, సర్వర్ నబి,వరుణ్ కుమార్, వంశీకృష్ణ,మనోజ్ కుమార్,ప్రవీణ్ కుమార్,యుగేందర్,మనోహర్, సాయికుమార్,శివకుమార్, కిరణ్ కుమార్,వెంకట సురేష్, అప్పారావు,శ్రవణ్ కుమార్,భార్గవ్,సిద్దార్థ ,బిందు సాగర్,డి నరేష్ ,సుధాకర్ బాబు, చింత శ్రీను,ఇతర అధికారులు క్రికెట్ ఆటలో పాల్గొన్నారు.



# అనంతారం ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

**కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా కొరసా రమేష్**

**రమేష్ గెలుపుకు సహకరించే సామాజిక సేవా కార్యక్రమాలు**

**బాధిత కుటుంబాలను ఆదుకున్న చెయ్యి**

**కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్‌గా ఆశీర్వదించాలని రమేష్ మనవి**







జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - అనంతారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతోంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కొరసా రమేష్ సర్పంచ్ బరిలో నిలిచారు. ప్రచార కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి గడప గడపకు వెళ్లి తనను సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్ లను అభ్యర్థిస్తున్నారు.ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం ముమ్మరం చేసారు. ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్ల దగ్గరికి వెళ్లి అభ్యర్థిస్తున్నారు.కొరసా రమేష్ గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.అనంతారం గ్రామంలో పలు సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను చేపట్టారు.గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు బాధిత కుటుంబాలను, చనిపోయిన బాధితుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొరసా రమేష్ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీచేస్తుండడంతో ఆయన గెలుపొందెందుకు అవకాశం మెండుగా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.తాను సర్పంచ్ గా గెలిస్తే గ్రామాన్ని అభివృద్ధి పరచుతానని, మౌలిక వసతులు కల్పిస్తానని రమేష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డుల అభ్యర్థులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విస్తృత ప్రచారం నిర్వహించారు.